# వరంగల్ ఎల్కతుర్తి సభాస్థలిని సందర్శించిన వనమా రాఘవ బృందం

- ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభకు భారీ ఎత్తున తరలిరావాలి.
- సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

2లో




సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 26, ఏప్రిల్ 2025 8 పేజీలు





# కదలరు.. వదలరు..

**మణుగూరు,(మేజర్ న్యూస్) -** ఆర్థిక బలం నాయకుల అండదండలు ఉంటే చాలు ఏ శాఖలోనైనా తిష్ట వేసుకొని ఉండొచ్చు అని పినపాక నియోజకవర్గంలోని పోలీస్ సిబ్బంది రుజువు చేస్తున్నారు. మణుగూరు పినపాక, బూర్గంపాడు, అశ్వాపురం మండలాలను మాత్రమే టార్గెట్ చేస్తూ అధికారులు అండదండ, రాజకీయ నాయకుల ప్రోత్బలంతో ఈ ప్రాంతంలో చాలామంది పోలీస్ సిబ్బంది పదేళ్లుగా తిష్ట వేసుకొని కూర్చుంటున్నారని సీటును వదిలే ప్రసక్తే లేకుండా కథలరు వదలరు అనే చందంగా వ్యవహరిస్తూ లక్షల రూపాయల అక్రమార్జన వెనకేసుకున్నారని నియోజకవర్గంలో చర్చనీయాంశమవుతుంది. స్థానికంగా ఉండి ఆస్తులు కూడ పెట్టుకుంటూ, స్థానిక నాయకులతో ఉన్న పరిచయాలతో పైరవీలు, నియోజకవర్గంలోని ఏదో ఒక పోలీస్ స్టేషన్ కు ట్రాన్స్ఫర్ చేయించుకుని లోకల్‌గా ఉంటూ జబర్దస్తిగా సాగిస్తున్నారు.

2లో


సూర్య
పోలీస్ ఠాణాలో ప్రైవేట్ వ్యక్తి
చేతివాటం..!?

- పదేళ్లుగా పాతుకుపోయిన పోలీస్ సిబ్బంది..
- వారికి మించిన వారు లేరనా..! లేక రారనా.?
- స్థానికంగా స్థిరపడి కోట్లు కూడా పెట్టుకున్నారు..
- బదిలీలు లేకుండా ఏళ్ల తరబడి కొనసాగుతున్నారు.
- ఏసీబీ నిఘా పెడితే అందరి గుట్టు రట్టు అవుతుంది..
- మణుగూరు ఠాణాను ప్రక్షాళన చేస్తే తప్ప అవినీతి ఆగదు..

వివరాలు 2 లో..

# ఏజెన్సీ చట్టాలకులోబడే భూభారతి పథకం వర్తింపు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- నూతన భూభారతి చట్టం పై రైతులుకు అవగాహన సదస్సు





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** నూతనంగా వచ్చిన భూభారతి పథకం ఏజెన్సీ చట్టాలకు లోబడే రైతులకు భూభారతి పథకం వర్తింప చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం చంద్రగుండ మండలం దామరచర్ల గ్రామంలోని ఎస్సార్ గార్డెన్ లో భూభారతి నూతన పథకం అమలుపై రైతులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని భూభారతి పథకం అమలు తీరు పట్ల రైతులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో రూపొందించిన అంశాలు గురించి క్షుణ్ణంగా ప్రజలకు వివరించారు.

2లో

# సామూహిక అన్నప్రాసన కార్యక్రమం

హాజరైన కార్పొరేటర్ కన్నం వైష్ణవి



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్ :** ఖమ్మం నగరంలోని 46 డివిజన్ జూబ్లీపుర 3 అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం సామూహిక అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు అంగన్వాడి సిబ్బంది సహకరిస్తున్నారని వారి సేవలను కొనియాడారు.

2లో

నేలకొండపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో గల జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) కేంద్రాన్ని, రాజేశ్వరపురం లోని అరుణచల రైస్ మిల్లును శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.



# నేలకొండపల్లి డిసిఎంఎస్ కేంద్రాన్ని, రైస్ మిల్లును సందర్శించిన పోలీస్ కమిషనర్

# ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు



2లో

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, ఏప్రిల్ -25 :** ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కదలరు.. వదలరు..

మొదటి పేజీ తరువాయి

సంవత్సరాల తరబడి ఇదే ప్రాంతాల్లో ఉండడంతో ఇసుక మాఫియా, ల్యాండ్ సెటిల్మెంట్లు, అవినీతి అక్రమార్కుల విషయాలు పూర్తిగా తెలిసిన వీరు కొత్త అధికారులు వచ్చినప్పుడు వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

### వారిని మించిన వారు లేరనా.! లేక రారనా.?

మణుగూరు సబ్ డివిజన్ లో కొందరు పోలీస్ సిబ్బంది ఇక్కడి ప్రాంతం నుండి ట్రాన్స్ఫర్ కాకుండా తిష్ట వేసుకుని కూర్చున్నారనేది జగమెరిగిన సత్యం. రైటర్లుగా పనిచేస్తున్న వీరు ఈ ప్రాంతంలోనే ఉంటూ లక్షల రూపాయల అవినీతి సొమ్ము వెనకేసుకున్నారని ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు సైతం వీరిని స్థానచలనం చేయకుండా అదే ప్రాంతంలో కొనసాగిస్తున్నారంటే వారిని మించిన వారు లేరనా.! లేక కొత్తగా ఎవరూ రాయలేరనా.? అనే ప్రశ్నలు మణుగూరు సబ్ డివిజన్ ప్రాంత ప్రజల్లో తలెత్తుతున్నాయి. డిపార్ట్మెంట్ కు చెందిన రైటర్లు ఉన్నప్పటికీ ప్రైవేట్ వ్యక్తులను పెట్టి వేల రూపాయలు ఎందుకు జీతాలు చెల్లిస్తున్నారనేది ఎవరికి అర్థం కాని అంశంగా మారింది. వీరిని పెట్టుకోవడానికి కారణం రికమండేషన్ లేక ఆయనకు మించిన వారు లేరననేది ఎవరికి అర్థం కాని ప్రశ్నగా మారింది. అర్హులను పక్కకు పెట్టి ప్రైవేట్ వ్యక్తులకు బాధ్యతలు అప్పజెప్పడంతో స్టేషన్ విషయాలు గోప్యంగా ఉండాల్సింది పోయి బయట వ్యక్తులకు చేరుతున్నాయని సమాచారం.

### ఏసీబీ నిఘా పెడితే ఎన్నో విషయాలు బహిర్గతం అవుతాయి..

మణుగూరు పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న అవినీతి బాగోతం అంతా ఇంత కాదని తెలుస్తోంది. కిందిస్థాయి సిబ్బంది నుండి ఎస్ హెచ్ ఓ దాకా పెద్ద స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని విశ్వసనీయవర్గాల సమాచారం. ఏ పని జరగాలన్న ఎవరిపై కేసు పెట్టాలన్న ఆ కేసు పెట్టిన వ్యక్తులను తొలగించాలన్న పెద్ద స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని గత సోమవారం జరిగిన ఏసీబీ దాడులతో తేటతెల్లమైంది. అయినా సరే స్టేషన్ పద్ధతి మారుతుందనే విశ్వాసం ప్రజల్లో రావటం లేదు. సంవత్సరాలుగా పాతుకుపోయిన సిబ్బందిని తొలగిస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం దొరకదని పలువురు వాదిస్తున్నారు. జిల్లా ఎస్పీ దృష్టి సారించి మణుగూరు పోలీస్ స్టేషన్ పై ప్రత్యేక నిఘా పెట్టి ప్రక్షాళన చేస్తే తప్ప పరిస్థితి అదుపులోకి రాదని ప్రజల్లో వాదనలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంచితే కొన్ని స్థల వివాద వ్యవహారాల్లో తమకు న్యాయం జరగలేదని లక్షల రూపాయలు నష్టపోయామని బాధితులంతా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ,పోలీస్ స్టేషన్ల ముందు బైఠాయించనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**మణుగూరులో జరుగుతున్నా లాండ్ మాఫియా పై పూర్తీ సమాచారంతో మరో సంచలన వార్తలతో " సూర్య " లో మీ ముందుకు తీసుకురాబోతుంది .**

# సామూహిక అన్నప్రాసన కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి



చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నాగలక్ష్మి , హెల్పర్స్ సత్యవతి స్థానిక మహిళలు కెమిడి గీత, సార మంగ, కెమిడి మాధవి, మరాటి పద్మ, నక్కా హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి డిసిఎంఎస్ కేంద్రాన్ని, రైస్ మిల్లును సందర్శించిన పోలీస్ కమిషనర్

మొదటి పేజీ తరువాయి

దాన్యం, కొనుగోలు, ట్రాన్స్పోర్ట్, కాంటాలు, బిల్లులు తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. మిల్లర్లతో మాట్లాడారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, మిల్లర్లకు, అధికారులకు సూచించారు. దాన్యం కొనుగోలు నుండి రైస్ మిల్లులకు తరలింపు వరకు కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ సంజీవ్, ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

# ఏపిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ మోడల్ స్కూల్ లలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాలు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఏప్రిల్ 27న నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షల కేంద్రాల సమీపంలో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్ లకు 200 మీటర్ల రేడియస్ లో సెక్షన్ 163 బి.ఎన్. ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 27న ఉదయం 8.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని, ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏజెన్సీ చట్టాలకులోబడే భూభారతి పథకం వర్తింపు





మొదటి పేజీ తరువాయి

ఏమైనా భూ సమస్యలు తలెత్తితే తహశీల్దార్ కార్యాలయంలోనే పరిష్కారం అవుతాయని, ఇంకేమైనా క్రిటికల్ సమస్యలుంటే ఆర్డీవో కలెక్టర్ కార్యాలయాల్లో పరిష్కరిస్తారని తెలిపారు. ఈ చట్టంపై ఏమైనా అనుమానాలు అపోహలు ఉంటే నివృత్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇమ్మడి రామయ్య బంజర్ గ్రామానికి చెందిన రైతు కేశబోయిన నరసింహారావు భూ నూతన చట్టంతో సాగులో ఉన్న రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చట్టం అమలు చేయాలని కోరారు. సాగులో ఉన్న ప్రతి రైతుకు ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. త్వరలోనే ప్రతి రెవెన్యూ గ్రామంలో గ్రామ పరిపాలన అధికారిని నియమించి గ్రామాల వారిగా నక్ష తయారు చేసి భూ సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. రైతులందరికీ భూభారత చట్టంపై అవగాహన కల్పించిన తర్వాతే అధికారులు భూమి వద్దకు వస్తారని తెలిపారు. ఈ చట్టం ద్వారా నిజమైన సాగుదారుడికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే గిరిజనులు కూడా ఈ పథకం పై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని ఏజెన్సీ యాక్ట్ ప్రకారమే ఇక్కడ భూభారతి పనిచేస్తుందన్నారు. అనంతరం చంద్రుగొండలో రైతు సాగు చేసిన మునగ పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, తహసిల్దార్ బి సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్ అగ్రికల్చర్ ఏవో జి వినయ్, విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నరసింహారావు, సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై శివరామకృష్ణ, పంచాయతీ అధికారి ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, నల్లమోతు రమణ, తుమ్మలపల్లి సురేష్, సారెపల్లి శేఖర్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్, గాదె శివ ప్రసాద్, చంద్రు విజయ్, కాశీ, గుగులోత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో పని గంటల పెంపుకి వ్యతిరేకంగా పోరాడుదాం




### టియూసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి

### 139వ,మేడే పోస్టర్ల ఆవిష్కరణ

**ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)** - 139 వ మేడే ను జయప్రదం చేయాలని, మేడే స్ఫూర్తితో పని గంటల పెంపుకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై, లివింగ్ వేతనంకై, పోరాడాలని టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం మేడే పోస్టర్లను స్థానిక చంద్ర కృష్ణమూర్తి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి 8 గంటల పని దినం, హక్కులు సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని అన్నారు. ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే బలమైన కార్మిక, ప్రజా పోరాటాలే మార్గం అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న, వీరన్న నాయిని కృష్ణ బోళ్ల సీతారాములు నాయిని కృష్ణ, బండ రాజమ్మ, బోయపోతుల సంజీవ్, బాలాజీ వెంకటేశ్వర్లు, బండారు లక్ష్మి శైలజ కూతాడి పద్మ, కలీం తోకల ఇంకా తదితర కార్మికులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎల్కతుర్తి సభాస్థలిని సందర్శించిన వనమా రాఘవ బృందం





**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**- ఈ నెల 27వ తేదీన వరంగల్ లోని ఎలుకతుర్తి ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభాస్థలని రాజ్యసభ సభ్యులు వద్దు రవిచంద్ర ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేంద్రరావు వరిశీలించారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం ఎల్కతుర్తి సభాస్థలిని సందర్శించారు. బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27వతేదీన జరిగే భారీ బహిరంగసభ కోసం కొనసాగుతున్న పనులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్లు పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి సభకు వాహనాలు వచ్చే మార్గం,వాటిని నిలిపి ఉంచే స్థలం,అనంతరం తిరిగి వెళ్లే రోడ్డు వివరాలను ఎంపీ రవిచంద్ర మ్యాప్ ద్వారా నాయకులు, సమన్వయకర్తలకు వివరించారు. మ్యాప్ ప్రతులను ఎంపీ వద్దిరాజు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు,పాల్వంచ టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, డిష్ నాయుడు,కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్,ఉర్దూఘర్ మాజీ ఛైర్మన్ అన్వర్ పాషా,మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మాందర్ బండారి, వేముల ప్రసాద్,దూడల కీరణ్,నవతన్, కంచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు

# ఉగ్రవాదులది దేశ సమైక్యతను దెబ్బతీసే కుట్ర





**టెర్రరిస్టు మూలాలను సమూలంగా నిర్మూలించాలి**

**ఉగ్రవాద అంతానికి సమైక్యంగా పోరాడుదాం**

**'జమ్ము-కాశ్మీర్' ముమ్మాటికీ భారత్లో అంతర్భాగమే**

**కాశ్మీర్ ప్రజలకు భారత సమాజం అండగా ఉంటుంది**

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సబీర్ పాషా, ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి**

**ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో మానవహారంతో నిరసన..మృతులకు నివాళి**

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)- పెహల్గాంలో జరిగిన పాక్ ప్రేరేపిత ఉగ్రదాడి భారతదేశ సమగ్రత, సమైక్యతను, మత సామరస్యాన్ని దెబ్బతీసే కుట్రని, ఈ కుట్రలను సమిష్టిగా తిప్పికొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, ఆళ్ల మురళి అన్నారు. పెహల్గాంలో యాత్రికులపై జరిగిన టెర్రరిస్టుల దాడికి నిరసనగా, మృతులకు నివాళులర్పిస్తూ కొత్తగూడెం ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే స్టేషన్ సెంటర్లో మానవహారం నిర్మించి మృతులకు నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ జమ్ము-కాశ్మీర్ భారత భూభాగంలో అంతర్భాగమేనని, ఎప్పటికీ దేశం నుంచి వేరుచేయలేరన్నారు. కాశ్మీర్ సమస్యను ఆసరాగా చేసుకుని పాక్ ఉగ్రవాదులు అమాయక ప్రజలపై దాడులకు తెగబడటం దుర్మార్గమన్నారు. పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమని అన్నారు. నాడు బ్రిటిష్ దొరలను దేశంనుంచి వెళ్లగొట్టేందుకు కులమతాలకతీతంగా పోరాటం చేశామని, నేడు ఉగ్రవాదులను తరిమేందుకు పోరాడదామని, దేశ సమైక్యతకు పాటుపడదామని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి మతం రంగు పులిమి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే వారి ఆకాంక్షను నెరవేరనివ్వబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఉమర్ ఫరూక్, అబ్దుల్ రబ్, ఎండి షరీఫ్, ఎండి అబిద్, అమీర్ ఖాద్రి, జావేద్, ఎండి అయూబ్, అన్వర్, బాబు జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలి

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**





కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- దేశంలో ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనీ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తగూడెం పౌరసమాజం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు పహెల్గమ్ ఘటనలో అమాయకులైన పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. దేశంలో అలజడి సృష్టించడానికి మతవిద్వేషాలు రగలించడానికి ఉగ్రవాదులు చేసిన ఈ ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో ఫలించబోదని దేశంలో ప్రజలు అందరూ ఈ సంఘటనతో ఐక్యం అవుతున్నారన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు బలిగొంటున్న ఉగ్రవాదులను ఈ దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉగ్రవాదులు ప్రవేశించకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 370 ఆర్టికల్ కాశ్మీర్ తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని భారత్ ను విచ్చిన్నం చేయడానికి పక్క దేశాలు ఎన్నో కుట్రలు పన్నుతున్నాయని వీటి నుండి దేశాన్ని కాపాడుకొని ప్రజలను సురక్షితంగా కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నిఘా వ్యవస్థ నిద్రావస్థలో ఉండకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రానిదే అని పేర్కొన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి వచ్చి మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదులను ఏరివేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను ఈ దేశం నుండి ప్రతి పౌరుడు తరిమికొట్టే విధంగా స్వీయ యుద్ధం చేయాలని ప్రకటించారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, జెవిఎస్ చౌదరి, పెద్దబాబు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మాజీ ఏఎంసీ చైర్మన్ రాంబాబు, కనకరాజు, కున్సోత్ కిషన్, మాజీ కౌన్సిలర్స్ వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, బాలిశెట్టి సుందర్ రాజ్, మసూద్, నాయకులు కృష్ణార్జునరావు, ఓబీసీ జయప్రకాశ్, బొబ్బల వెంకట్ యాదవ్, చందు, బాలపాసి తదితరులు పాల్గొన్నారు.

# వెంపటి సూర్యనారాయణకు కన్నీటి వీడ్కోలు

**భారీగా తరలివచ్చి నివాళులర్పించిన సిపిఐ, ఏఐటీయూసీ శ్రేణులు.**

**అంతిమ యాత్రలో పాడెమోసిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, నేతలు.**

**తుదిశ్వాస వరకు ప్రజలకోసం పనిచేసిన అమరుల ఆదర్శంగా ఉద్యమాలు నిర్మించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా**



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- సీపీఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీపీఐ కార్యవర్గసభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ కార్యదర్శి వెంపటి సూర్యనారాయణ(103) అనారోగ్యంతో బుధవారం పాల్వంచలోని ఆయన కూతురు నివాసంలో మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం పాల్వంచలో అశ్రు నయనాల మధ్య అంతిమ వీడ్కోలు పలికారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం మృతదేహంపై సిపిఐ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అంతిమ యాత్రలో పాడెమోసారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ తుదిశ్వాస వరకు ప్రజలకోసం పనిచేసిన అమరుల ఆదర్శంగా ప్రజాసమస్యలపై ఉద్యమాలు నిర్మించాలన్నారు. సూర్యనారాయణ లేని లోటు కుటుంబానికే కాక పార్టీ కూడా తీరని లోటన్నారు. పేదల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి రైతాంగ సమస్యలపై అనేక సేవలు అందించారని గుర్తుచేశారు. త్యాగధనులు అందించిన ఎర్రజెండాని పాల్వంచ ప్రాంతంలో సగర్వంగా నిలబెడదామనీ, కుటుంబ సభ్యులకు అండగా కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు డీ సుధాకర్, వేముల కొండలరావు, ప్రజాసంఘాల నాయకులు చెన్నయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, నరహరి నాగేశ్వరరావు, మడుపు ఉపేంద్ర చారి, అల్లి కాంతయ్య, వల్లపు యాకయ్య, నిమ్మల రాంబాబు, యేసు, జకరయ్య, కృష్ణ, వెంకన్న, ఆదినారాయణ, అజయ్, వెంకటేశ్వర్లు, శ్రీను, వివిధ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను ఉరితీయాల్సిందే - పాల్వంచ జమా మస్జిద్ కమిటీ



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచ జమా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో పహెల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మనిషిని చంపమని ఏ ధర్మమూ చెప్పదని అలా కాదని మనుషుల్ని ఎవరైతే హతమారుస్తారో వారు ఇస్లాం ధర్మ వ్యతిరేకులని వారిని అల్లా క్షమించదని అమాయకమైన ప్రజలపై దాడి చేసి హతమార్చిన ఉగ్రవాదులను ముమ్మాటికి బహిరంగంగా ఉరి తీయాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జమా మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఫయాజుల్ హస్సన్, కార్యదర్శి ఇబ్రహీం ఖురేషి,ఖాజా అహ్మద్,అక్బర్, మస్తాన్ ఖురేషి, ఫక్రుద్దీన్, రహీమ్, ఫారూఖ్ ,హన్ను ,మత గురువులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఏఐటీయూసీ కృషి

**సింగరేణి జనరల్ మజ్దూర్లను జనరల్ అసిస్టెంట్ గా గుర్తింపు**

**డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్**




ఇల్లందు, సూర్య( మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థలో కేటగిరి-1లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను ఇకపై ఆ పేరుతో కాకుండా జనరల్ అసిస్టెంట్ గా నామకరణం చేస్తూ సింగరేణి యాజమాన్యం ఏప్రిల్ 23వ తేదీన ఉత్తరులు జారీ చేసిందని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్ పేర్కొన్నారు.ఏఐటీయుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఇల్లందు బ్రాంచ్ కార్యవర్గ సభ్యుల సమావేశం స్థానిక విఠల్ రావు భవన్ లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి లొకార్మికుల డిజిగ్నేషన్ మార్పును అమలు జరుపుతూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు నెరవేరిన 14 వేల మంది జనరల్ మజ్దూర్ల కోరిక నెరవేరిందన్నారు.ఇటీవల జరిగిన జాతీయ స్థాయి వేజ్ బోర్డు ఒప్పందంలో ఈ పేరు మార్పునకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ తక్షణమే అమలు జరపాలని ఆదేశించడంతో ఈ మేరకు సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. దీనితో జనరల్ మజ్దూర్ అనే పేరు ఇకపై కనుమరుగు కానుంది. దీనిపై సింగరేణిలోని 14 వేల మంది జనరల్ మజ్దూర్ల తోపాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు సింగరేణి సంస్థలో కేటగిరీ-1లో పనిచేసే వారిని జనరల్ మజ్దూర్ అని పిలవడం అలవాటుగా వస్తుంది. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు, కూలి అని అర్థం. సింగరేణి సంస్థలోనే కాక కోల్ ఇండియాలో కూడా ఉద్యోగులను ఇదే పేరుతో పిలుస్తూ వస్తున్నారు.గతంలో కేవలం నిరక్షరాస్యులు మాత్రమే జనరల్ మజ్దూర్లు పనిచేస్తుండేవారు. కానీ నేడు కారుణ్య నియామకాల్లో ఉన్నత చదువులు చదివిన వారు కూడా తొలుత బదిలీ వర్కర్లుగా ఎంపికై ఏడాది తర్వాత జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడుతున్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో జనరల్ మజ్దూర్లు కూడా కీలకంగా ఉంటున్నందువల్ల, వీరి వృత్తికి కూడా సముచిత గౌరవం ఇవ్వాలన్న ఉద్దేశంతో జనరల్ మజ్దూర్ అనే పేరును తొలగించి జనరల్ అసిస్టెంట్ గా మార్పు చేశారు.ఈ మార్పును వెంటనే అమలు జరిపిన సంస్థ చైర్మన్ ఎన్. బలరామ్ కు ఏఐటీయుసి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, కార్యవర్గ సభ్యులు మంచాల వేంకటేశ్వర్లు, బొల్లేద్దుల శ్రీనివాస్, గుగులోత్ కృష్ణ, దాట్ల వెంకటేశ్వర్లు, పి యుగెందర్, బానోత్ బాలాజీ, నూనె శ్రీనివాస్, టి వేంకటేశ్వరరావు, చాంద్ పాష, ఎస్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ ప్రధాన రహదారిపై నిర్వహించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు జిల్లా ఆరోగ్య శాఖ ఆదేశాలతో పూర్తిస్థాయిలో మలేరియాను నిర్మూలన చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,తద్వారా దోమలు రాకుండా ఉంటాయన్నారు.ప్రతి మంగళ,శుక్రవారాల్లో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆరోగ్య కేంద్రం సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామకృష్ణ,హెచ్ఓ వెంకటేశ్వర్లు, కృష్ణ, ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)‌-** స్థానిక గ్రామపంచాయతీలోని నెమలి పేట గ్రామంలో శుక్రవారం జరిగిన కొండ్రు వారి వివాహ వేడుకలో జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడితోపాటు మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, తాటి పోతురాజు, పాల్గొన్నారు.

## నల్ల రిబ్బన్లు ధరించి ముస్లింల ప్రార్థనలు..

### పహల్గాం ఉగ్రదాడికి కలిగిన హింసను ఖండిస్తూ శాంతియుతంగా నిరసన



**కరకగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)‌-** పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా శుక్రవారం మండలంలోని కరకగూడెం, పద్మాపురం, అనంతారం మసీదుల్లో ముస్లింలు వారి చేతులకు నల్ల రిబ్బన్లు ధరించి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఉగ్రదాడికి కలిగిన హింసను ఖండిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసి రెండు నిమిషాల మౌనం పాటించారు. ఉగ్ర దాడిని ప్రతీ ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. అలాగే ఉగ్రదాడిలో అమాయకుల ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణమైన విషయమని, మృతుల కుటుంబాలకు వారి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. కాగా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపు మేరకు ముస్లింలు నల్ల రిబ్బలను ధరించి ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలు మసీదుల కమిటీ సభ్యులు సయ్యద్ సజ్జాద్ హుస్సేన్,షేక్ సోందుపాషా, మొహమ్మద్ రఫీ, సయ్యద్ ఫజల్ హుస్సేన్,యాకుబ్ ఖాన్, మహిమూద్, ఖయ్యుమ్, మౌలానాలు ఫిరోజ్, ఆజాం, జఫరుద్దీన్, అన్సార్, అఫ్రోజ్, అల్తాఫ్, ఉమర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మే డే" ను జయప్రదం చేయండి- టియుసిఐ



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)‌-** 139 వ మేడే ను జయప్రదం చేయాలని, మే డే స్ఫూర్తితో పని గంటల పెంపుకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై, లివింగ్ వేతనంకై, పోరాడాలని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ షావలి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం మే డేకు సంబంధించిన పోస్టర్లను ఆఫీస్ వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి 8 గంటల పని దినం, హక్కులు సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే బలమైన కార్మిక, ప్రజా పోరాటాలే మార్గం అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు. క్యాన్సర్ వ్యాధితో మరణించిన టియుసిఐ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సంజయ్ సింగ్ వికి నివాళులర్పించారు. వారి ఆశయ సాధనకై ముందుకు కోరారు.ఈ కార్యక్రమంలో టీ యుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు వై గోపాల్ రావు. సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్, జిల్లా నాయకులు ఏం రాజశేఖర్ ఎం చంద్రశేఖర్. ఏరియా నాయకులు కె.శంకర్. మరియా. కే జ్యోతి. వజ్రమ్మ. ధనవంతురావ్. సేవియా పాల్గొన్నారు.

## ఉగ్రవాదంపై సిపిఐ ఉవ్వెత్తున నిరసన





### దేశ పౌరులపై హత్యాకాండ పిరికిపంద చర్య
### ఉగ్రవాదాన్ని అంతం చేసే చర్యలు చేపట్టాలి
### టెర్రరిస్టు దాడికి కేంద్రమే బాధ్యత వహించాలి
### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా
### సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)‌-** జమ్మూ-కాశ్మీర్ పెహల్గామ్ పర్యాటక ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి బస్టాండు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఉగ్రదాడిని కండిస్తూ మానవహారం నిర్మించి నినాదాలు చేశారు, మృతులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై జరిగిపిన జరిపిన దాడి, హత్యాకాండ పిరికిపంద చర్యని, ఈ చర్యను భారత పౌరసమాజం సహించబోదన్నారు. ఉగ్రవాదానికి మతం ఉండదని, పహాల్గమ్లో హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా చంపేశారని, అత్యంత ఘోరమైన మరణహోమాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూసే దుర్మార్గుల పన్నాగాలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. వారం రోజుల క్రితమే పాకిస్థాన్ సైన్యాధికారు, ఉగ్రవాద కమాండర్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నప్పటికీ వాటిని పసిగట్టడంలో కేంద్ర బలగాలు, ప్రభుత్వం ఎందుకు ఫైఫల్యం చెందారో దేశ ప్రజలకు బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ఇంటిలిజెన్స్ సంస్థ దాడుల విషయాన్ని ముందే కేంద్రానికి , ఈ దాడికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కె సారయ్య, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు ఎస్ కె ఫహీమ్, పోలమూరి శ్రీనివాస్, పట్టణ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, గొనె మని, మాతంగి లింగయ్య, నూనావత్ గోవిందు, ఖయూమ్, జాకబ్, గుత్తుల శ్రీనివాస్, దాట్ల శ్రావణ్, రాంజీ, గొనె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మాయం

### మీ దరఖాస్తులు లేవంటూ అభ్యర్థులకు ఫోన్లు చేస్తున్న మున్సిపల్ అధికారులు
### దరఖాస్తుల విషయంలో అలసత్వం ప్రదర్శించిన మున్సిపల్ శాఖ
### గడువు ముగిసిన తరువాత చెప్పడం ఏంటంటు గరం అవుతున్న అభ్యర్థులు



**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్)‌-** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని యువత స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేందుకు ఒక దార్శనిక పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం పేరు రాజీవ్ యువ వికాసం పథకం. ఇది రాష్ట్రంలోని 5 లక్షల మంది యువతకు ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. రాజీవ్ యువ వికాసం యొక్క ప్రధాన లక్ష్యం రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన సుమారు 5 లక్షల మంది నిరుద్యోగ యువతలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం అమలు వల్ల తెలంగాణలో నిరుద్యోగం గణనీయంగా తగ్గుతుందని ప్రభుత్వం ఈ పథకానికి రూ.6వేల కోట్ల బడ్జెట్ కేటాయింపు చేసింది. మార్చి 17 నుండి ఏప్రిల్ 14 వరకు రుణాలు పొందేందుకు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ యువత నుండి దరఖాస్తులను ఆహ్వానించి వారి వద్ద నుండి గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యలయాల ద్వారా, మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాల్ కార్యాలయాల ద్వారా, మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యలయంలో కూడా అభ్యర్థుల నుండి పథకానికి సంబంధించిన దరఖాస్తు పత్రాలను స్వీకరించారు. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టగానే వేలల్లో అభ్యర్థులు మీసేవ కేంద్రాల వద్ద పడిగాపులు పడుతూ ఉండడం గమనించిన ప్రభుత్వం అభ్యర్థులకు సులభతరం చేయడానికి జిల్లాలో ఉన్నటువంటి మున్సిపల్ కార్యాలయాలు, పంచాయతీలకు దరఖాస్తుల బాధ్యతను అప్పగించడం జరిగింది. అయితే ప్రస్తుతం మీ దరఖాస్తులు మున్సిపల్ కార్యాలయంలో లేవంటూ అభ్యర్థులకు ఫోన్లు చేసి మీ పత్రాలు అందలేదని మరల పత్రాలను మున్సిపల్ కార్యాలయంలో అందజేయమని అధికారులు ఫోన్లు చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. పథకం ప్రారంభమైన తరువాత తమ ఫారాలను పూర్తి చేసి సంబంధిత అధికారులకు అందించడం జరిగిందని అయినా పత్రాలు పోయాయంటూ ఫోన్లు చేస్తున్నారంటూ బాధితులు వ్యక్తం చేస్తున్నారు. వృత్తిలో నిబద్ధత కలిగి ప్రజలకు మెరుగైన, నమ్మకమైన సేవనందించాల్సిన అధికారులు ఇలాంటి తప్పిదాలను చేస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న వారికి దరఖాస్తులు లేవంటూ చెప్పడం అభ్యర్థుల గుండెల్లో పిడుగుపాటు అంటూ అధికారుల అలసత్వానికి నిదర్శనంగా ఉందని అధికారులపై గరంగరం అవుతున్నారు. అలసత్వనికి పాల్పడిన మున్సిపల్ శాఖ పై అదేవిధంగా దరఖాస్తులను స్వీకరించిన సంబంధిత అధికారులపై తక్షణమే ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షించి, పరిశీలించి వారిపై బాధ్యత రాహిత్య చర్యలను తీసుకోవాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 20 మందికి జరిమానా




**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)‌-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 20 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు శుక్రవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా తొమ్మొందుగురిని (9) ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా జరిమానా విధించారు. కొత్తగూడెం మూడో టౌన్ ఎస్ఐ పురుషోత్తం వాహన తనిఖీ చేస్తుండగా మద్యం త్రాగిన ముగ్గురిని బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్టుగా రుజువు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టగా వారు నేరం ఒప్పుకున్నారు, జరిమానా విధించగా చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్ఐ. డి. రాఘవయ్య పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ఎనిమిది మంది వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేటిట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు. వెంటనే జరిమానాలు విధించగా అట్టి జరిమానాలు చెల్లించారు.

## కెసిఆర్ పాలన కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు..వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఏప్రిల్ 25)తెలంగాణ రాష్ట్ర ప్రజలు తిరిగి మళ్లీ కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం కారేపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు చేతుల మీదుగా జెండా ఎగరవేశారు.ఈసందర్భంగా బానోత్ మదనలాల్ మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చేందుకు బిఆర్ఎస్ ఆవిర్భవించిందన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు.బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త వరంగల్ తరలివెల్లి సభకు హాజరు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు వాంకుడొత్ జగన్,ఉన్నం వీరేందర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్,మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్,నాయకులు తాతా వెంకన్న, దొంకేన రవీందర్,గుగులోత్ సక్రు, చందు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ముస్లిం సోదరులు




సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: పవాల్లాం ఉగ్రదాడికి నిరసనగా సత్తుపల్లి లోని అని మసీదులో పవిత్ర శుక్రవారం నాడు ముస్లింలు అందరు కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు నిర్వహించి మజీద్ ముందు ఉగ్రవాదులు నశించాలి అని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జామే మసీదు అధ్యక్ష,కార్యదర్శులు నాయబ్ రసూల్, ఎండీ కమల్ పాషా ,మార్కెట్ మజీద్, మదర్ సా మజీద్, వెంగళరావు నగర్ మజీద్, రాజీవ్ నగర్ మజీద్ , ఎన్ టి ఆర్ నాగర్ మజీద్ లోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభతో బీఆర్ఎస్కు పూర్వవైభం..మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 25)తెలంగాణలో బలమైన శక్తి అయిన బీఆర్ఎస్ కు రజతోత్సవ సభ తో పూర్వ వైభవం రానుందని వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ అన్నారు. కారేపల్లి క్రాస్ రోడ్ లో సభకు తరలి వెళ్లడానికి జన సమీకరణకై శుక్రవారం ఆ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25వ వసంతంలోకి అడుగు పెట్టబోతున్న బిఆర్ఎస్ పార్టీ కొత్త డైరెక్షన్లో పయనించడానికి ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు.అందులో భాగంగానే బీఆర్ఎస్ రజితోత్సవ వేడుకల సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్ లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అధికార పార్టీగా గతంలో పార్టీ వ్యవస్థాపక దినోత్సవాలను జరుపుకున్న పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉంటూ 25 వసంతాల వేడుకలకు సిద్ధమవుతోందన్నారు.రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత ఈ సభకు ఉంటుందని బిఆర్ఎస్ వర్గాలు అంచనా వేస్తున్నాయన్నాం^.ముఖ్యంగా చాలా రోజుల తర్వాత పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి



కే.చంద్రశేఖర రావు భారీ బహిరంగ సభలో మాట్లాడనున్నారనీ పేర్కొన్నారు .అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు భారీ సంఖ్యలో జన సమీకరణ చేసేందుకు జిల్లా పార్టీ బాధ్యులు గ్రామాల వారిగా నాయకులకు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు.ఈ సభ కోసం కారేపల్లి మండలం నుండి ప్రత్యేక బస్సులు,కారులలో జనాలను తరలించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాస రావు,సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్,మాజీ సర్పంచ్ బానోతు కుమార్,నాయకులు అడప పుల్లారావు, శివరాత్రి అచ్చయ య,బానోత్ రాందాస్,బత్తుల శ్రీనివాసరావు,సిద్ధంశెట్టి నాగయ్య,గుగులోతు రవి,తాత ఉపేందర్,సైజన్,సూరపరెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## వర్గ పోరాటాల నిర్మాత ఏలూరి లక్ష్మీనారాయణ

**-అధికారం కోసం బీజేపీ విభజన రాజకీయ..**

**-గాంధీనగర్ గ్రామంలో ఏలూరి వర్ధంతి.. సభ....**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్19)వర్గ పోరాటాల నిర్మాత కామ్రేడ్ ఏలూరి లక్ష్మినారాయణ అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య అన్నారు.ఏలూరి లక్ష్మినారాయణ స్వగ్రామం సింగరేణి మండలం గాంధీనగర్లో శుక్రవారం ఆయన 33వ వర్ధంతిని నిర్వహించారు. ఏలూరి స్తూపానికి నాయకులు పూలమాలలు నివాళ్లు అర్పించారు. పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు కేసగాని రాంమ్మూర్తి ఎగరవేశారు. ఈసందర్బంగా మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సభలో పీ.సోమయ్య మాట్లాడుతూ బడుగుల బాగుకై వర్గ పోరాటాలు నిర్వహించారన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడడంలో ఎలాంటి అలుపు సొలుపు లేకుండా పనిచేసిన ధీరుడు ఏలూరి లక్ష్మినారాయణ అని కొనియాడారు. పార్టీ ఎక్కడ కష్టాలలో ఉంటే అక్కడికి వెళ్ళి శతృవుల దాడుల నుండి కార్యకర్తలను కాపాడడం, చైతన్యం చేయటంలో ఏలూరి మించిన వారు లేరని అందుకే వ్యవసాయ కార్మిక సంఘానికి అఖిలభారత నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. అధికారం కోసం బీజేపీ విభజన రాజకీయలను ముందుకు తెస్తుందని విమర్శించారు.ఎన్నికల సమయంలో మత ఉద్రిక్తలు పెంచటం ద్వారా



బీజేపీ, ఎంఐఎంలు లబ్ధి పొందటానికి చూస్తుంటాయని దానికి సామాన్యులను బలి చేస్తుంటాయన్నారు. కార్మిక, కర్షక ఐక్యతకుభంగం కల్గించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మతోన్మాద, కార్పొరేట్ శక్తులు అమానవీయం, పాశవికంగా వ్యవహరిస్తాయని వాటి పట్ల యువతీ యువకులు చైతన్య శీలుల్కె ఉండాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, బానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, రేగళ్ల మంగయ్య, ఎండి.ఇస్మాయిల్, పండగ కొండయ్య, తలారి దేవ ప్రకాష్, కరపటి సీతారాములు, దాసరి మల్లయ్య, వీరన్న, ముక్క సీతారాములు, కరపటి లక్ష్మయ్య, ఈసం సలీం,దాసరి సైదులు, ఎస్కే.సైదులు,ఈసాల పగడయ్య, రాయల మాధవ్,చరప వీరస్వామి, ఎజ్జు యేసురత్నం,గడిపర్తి వీరభద్రరావు, కేలోత్ సూర్యకుమార్,బారు నర్సింహరావు, ధశరధం తదితరులు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి.లో ఘనంగా
# ఆరోహన్ 2025 టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ఆరోహన్ 2025 పేరుతో టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను జె.యన్.టి.యు. రిటైర్డ్ ప్రొఫెసర్ కె.యమ్. లక్షణరావు, టెక్స్ స్కై సి.ఈ. ఒ. బత్తినేని స్వాతి, టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య, కళాశాల చైర్మన్ గుండాల కృష్ణలతో కలసి జ్యోతి ప్రజ్జలన కావించి ప్రారంబించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన లక్షణరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కృతిమ మేధస్సు అన్ని రంగాలలో చొచ్చుకు పోతుందని కావున ఏ.ఐ.పై విద్యార్థులకు పూర్తి అవగాహన అవసరం అని దానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలు ఏ.ఐ. ఆధారితముగా మలుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు వారి సొందమవుతుందని తెలిపారు.కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు నూతన అవకాశాల కల్పనలో భాగంగా ఇన్ ఫోసిస్, ఐ.బి.యమ్. టాస్క్, ఐ.సి.టి. అకాడమి, మాంగో డిబి, హనీవెల్ తదితర ప్రముఖ కంపెనీలతో అవగాహనా ఒప్పందం ం జరిగిందన్నారు. విద్యార్థులకు సాంకేతిక శిక్షణ తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహానా కల్పించటం కోసం ఇటివంటి కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన బత్తినేని స్వాతి మాట్లాడుతూ తాను యస్.బి.ఐ.టి కళాశాల పూర్వ విద్యార్థిని అని ఇప్పుడు ఈ కార్యక్రమానికి అతిథిగా రావడం ఆనందంగా ఉందన్నారు. యస్.బి.ఐ.టి విద్యార్థులు కమ్యూనికేషన్, సాంకేతిక విషయాలలో చాలా నైపుణ్యం కలవారని అన్నారు. టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య మాట్లాడుతూ యస్.బి.ఐ.టి విద్యార్థులు ఎక్కువ మంది నూతన సాంకతిక ఆవిష్కరణలలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉన్నారని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో పాటుగా ప్రముఖ బహుళజాతి కంపెనీలలో ఉన్నత స్థానాలే లక్ష్యంగా శ్రమిస్తున్నారని వారికి తగిన సహాయ సహకారాలు అందించడానికి టి.పి.ఒ. సెల్ ఎల్లపుడు సిద్ధంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను అంది పుచ్చుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆరోహన్-2025 లో పలు సాంకేతిక పోటీలైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్, స్లైడ్ డిక్, కోడ్ స్ప్రింట్, సర్క్యుట్రిక్స్, క్విజ్తో పాటు నాన్ టెక్నికల్






పోటీలైన ట్రెజర్ హంట్, స్నాప్ సాట్ సాగా, ఫ్రైమ్ ఫ్లెక్స్ మొదలగు వాటిలో ఖమ్మం జిల్లాలోనే ఇతర కళా శాలల నుండి 69 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. చివరగా ఈ పోటీలలో గెలుపొందిన విద్యా ర్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమెంటోలు బహుకరి ంచారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# యేసే మార్గం..యేసే సత్యం..యేసే జీవం

**-సువార్త ఉజ్జీవ మహాసభలలో బ్రదర్ విజయ్ కుమార్**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**





ప్రేమ,కరుణ,దయ,త్యాగం,సేవ,పాప క్షమాపణలకు ప్రతిరూపమే యేసు అని బ్రదర్ విజయ్ కుమార్ అన్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలో గల కుర్నవల్లి గ్రామంలోని మహా ఘనుడు ప్రార్ధన మందిర ఆవరణంలో మహాగణుడు అపోస్తులిక్ మినిస్ట్రీస్ ద్వారా యేసుక్రీస్తు సువార్త ఉజ్జీవ మహాసభలను జీసస్ పాస్టర్ ఫెలోషిప్,యూనిటీ పాస్టర్ సహకారంతో నిర్వహిస్తున్న ఉజ్జీవ మహాసభల చివరి రోజు కంచికచర్ల ప్రాంతం నుండి హెర్మోన్ మినిస్ట్రీస్ ద్వారా బ్రదర్ విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సువార్తను ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన ఉపదేశిస్తూ విశ్వ మానవ పాపాలను తన పరిశుద్ధ రక్తంతో కడిగి వేసి పాప క్షమాపణ కలిగించేందుకు వచ్చిన మహానీయుడు యేసయ్య అని తెలియజేశారు.మానవ రూపంలో పుట్టి,దాసుని స్వరూపాన్ని ధరించి,తనను తానే రిక్తునిగా చేసుకొన తలచి ఈ లోకానికి వచ్చిన దైవ కుమారుడే యేసు అని,లోక రక్షకుడైన యేసు మార్గాన్ని అందరూ అనుసరించాలని ఆయన పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో మహాఘనుడు ప్రార్థన మందిర పాస్టర్ ఏసురత్నం,కన్వీనర్ కే కృపానందం, చుట్టుపక్కల గ్రామాలలోని ప్రార్థన మందిరం పాస్టర్లు, సంఘస్తులు కుటుంబరావు,మౌనిక,రవి, వసంత రావు, విగ్నేశ్వర్ రెడ్డి, ప్రకాష్, రమణ, వెంకటేశ్వర్లు,దైవ సేవకులు పాల్గొన్నారు.

---

# ఐకెపి ఆధ్వర్యంలో చిలుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**





మండల పరిధిలోని చిలుకూరు గ్రామములో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావుమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి శెట్టి కిషోర్, మండల తాసిల్దార్ రాంబాబు తో కలసిశుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులను నమ్మి మోస పోకూడదని, ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ వర్తించేలా రైతులు సహకరించాలన్నారు. రైతులకు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ కృష్ణ పతేపరపు సంగయ్య మువ్వా వెంకయ్య బాబు, పులిబండ్ల చిట్టిబాబు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రావిరాల సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు కోట డేవిడ్, సునీల్, జీవరత్నం, సువర్ణ, నందిని, ఆంజనేయులు, రాంబాబు సెక్రటరీ కొండలరావు, ఏపిఎం శ్రీనివాసరావు, ఏఈఓ సుష్మ, ఏవో సాయి దీక్షిత్, షేక్ బాషా, దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాంలో ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన

**-బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎడ్ల బంజర గ్రామంలో బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్లో జరిగే బిఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభ భారీగా తరలి రావాలని పిలుపునిస్తూ సన్నాహక సమావేశం నిర్వహిం చారు. ఎడ్ల బంజరు గ్రామంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ జెండా దిమ్మెను ప్రారంభించి గులాబీ జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జమ్మూ కాశ్మీర్ లో పహల్గాం జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్ర దాడిలో మరణించిన పర్యాటకులకు సంతాపం ప్రకటించి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. మరణించిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని అమాయక ప్రజలపై ఉగ్ర దాడి పిరికి పంద చర్యగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సుధాకర్ బాబు, చెక్కిలాల మోహన్రావు, కనగాల వెంకట్రావు, గోదా చెన్నారావు, లగడపాటి శ్రీనివాసులు, వంగ గిరిజపతి, చెక్కిలాల లక్ష్మణరావు, లక్కినేని వినీల్, మందడపు అశోక్ కుమార్, ఎలమంచిలి శ్రీనివాసులు, తేజవత్ తావు నాయక్, తడికమళ్ళ శేఖర్, మల్లెల శ్రీనివాస్, జనార్ధన్, షేక్ గౌస్, మరకాల చంటి, మరకాల వెంకీ, ఇతర బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

# వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ భారీగా తరలి రావాలి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



వరంగల్ లో ఈనెల 27వ తేదీన జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాది గా తరలి రావాలని మండల బిఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశం పిలుపునిచ్చింది. శుక్రవారం మండలంలోని జాస్తి పల్లి గ్రామంలో జరిగిన ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశం మల్లెంపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, మూడు కృష్ణ ప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 15 నెలల పాలన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పాలన సాగిసున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సభకు గ్రామాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల నాయకులు వడియాల కృష్ణారెడ్డి, సామ మోహన్ రెడ్డి,తూము బాబు ,ఆదూరి ప్రసాద్, చిప్పులపల్లి శ్రీనివాస్, గుజ్జర్లపూడి సత్యనారాయణ, పగడారపు రామ్మూర్తి, బట్టు శంకర్, రాం బాబు, శెట్టి సంతోష రావు, ముత్యం రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 27న చలో వరంగల్

**- బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం**

**- సన్నాహక సమావేశాల్లో బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**





వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27 న జరిగే బిఆర్ఎస్ రజితోత్సవ సభను పార్టీ కార్యకర్తలు విజయవంతం చేయాలని మధిర నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మధిర బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మధిర నియోజకవర్గం నుండి వరంగల్ లో ఈనెల 27న జరిగే రజితోత్సవ సభకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. బి ఆర్ఎస్ ప్రతీ కార్యకర్త దండిగా ఈ సభకు జన సమీకరణ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఐ టి (కాన్పూర్) విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ రూ 125000 చేయూత



**కల్లూరు/ఖమ్మం సూర్య ఏప్రిల్ 26 :**

కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ముజా మ్మిల్ ఖాన్ చేతులు మీదుగా ఐఐటి కాన్పూ ర్ లో సీటు పొందిన తేజావత్ శ్రీనివాస్ తల్లిదండ్రులకు స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు ఆధ్వర్యంలో రూ 1,25,000 కు గాను, తొలి విడతగారూ 50,000 చెక్ ను అందించటం జరిగింది. కలెక్టర్ స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేస్తున్న అనేక కార్యక్రమాలను అడిగి తెలుసుకొని ఫౌండేషన్ వారిని అభినందించారు.అంతే కాకుండా ఇటువంటి మానవత దృక్పథాలు చాటుతున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వ్యాల్ కి విద్యార్థి తల్లిదండ్రులు చేస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సి ఎం ఓ రాజశేఖర్ ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, భైర్ల వెంకటేశ్వర్లు (బి వి)శిరసాని ఇమ్మానియల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సొసైటీ డైరెక్టర్ మృతి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండలం జాస్తిపల్లికి చెందిన సొసైటీ డైరెక్టర్ దేవేండ్ల యాదగిరి(55) శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్థానికుల వివరాలిలా.. ఉపాధి హామీ పనులకు వెళ్లి మోటార్ సైకిల్పై ఇంటికి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ వేగంగా వచ్చి ముచ్చర్ల రైతు వేదిక సమీపంలో ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన అతనిని చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మృతి చెందారని చెప్పారు.

సూర్య
www.suryaa.com
శనివారం 26 ఏప్రిల్ 2025

# మలేరియా అంతానికి భాగస్వాములు అవుదాం

### – ప్రపంచ మలేరియా దినోత్సవ లంకా సాగర్ పిహెచ్సిలో అవగాహన ర్యాలీ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహిస్తుందని అన్నారు. మలేరియా అంతం మనతోనే మొదలు పెట్టాలని తిరిగి పెట్టుబడి పెట్టండి, తిరిగి ఊహించండి, తిరిగి ప్రజ్వలించండి మలేరియాను అంతం చేయడం కేవలం ఆరోగ్యపరమైన ఆవశ్యకత మాత్రమే కాదు ఇది ప్రతి దేశానికి మరింత సమానమైన, సురక్షితమైన సంపన్నమైన భవిష్యత్తులో పెట్టుబడని తెలిపారు. మలేరియాను అంతం చేయడానికి జ్ఞానం, ప్రాణాలను రక్షించే సాధనాలు, లక్షిత నివారణ, పరీక్షలు, చికిత్స పద్ధతులు ఉన్నాయని వివరించారు. చరిత్ర పునరావృతం కాకుండా చూసుకోవాలని 1960లలో మలేరియా తగ్గుముఖం పట్టిందని కానీ ప్రపంచం ప్రయత్నాలను నిలిపివేయడంతో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మలేరియా నిర్మూలన కోసం తమ వంతు కృషి చేయాలని డబ్ల్యూహెచ్వో పిలుపునిచ్చిందని తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం 2025 సందర్భంగా డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ దేశాలు, వ్యక్తులు మలేరియా నిర్మూలన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చిందని అన్నారు.మలేరియాను అంతం చేయడానికి జరుగుతున్న ప్రయత్నంలో అందరం భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్, పూలమ్మ , హెల్త్ ఎక్స్టెన్షన్ అధికారి శ్రీనివాస్, పీహెచ్ఎన్ సుగుణ దేవి, హెల్త్ సూపర్వైజర్ నిర్మల కుమారి, నాగేశ్వరరావు, బషీరుద్దీన్, ఎం ఎల్ హెచ్ పి అశోక్, సౌజన్య, ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్, శ్రీనివాస్,హెల్త్ అసిస్టెంట్ కరీముల్లా, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'స్ఫూర్తి' సేవలు ప్రశంసనీయం... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### –నిరుపేద విద్యార్థి తల్లిదండ్రులకు ఉన్నత విద్యాభ్యాసం కోసం చెక్ అందిస్తున్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):** విద్యారంగంలో 'స్ఫూర్తి ఫౌండేషన్' అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లాలోని కామేపల్లికి చెందిన పేద విద్యార్థి తేజవత్ శ్రీనివాస్, కాన్పూర్ ఐఐటి లో విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందగా, ఆర్థిక పరిస్థితి కారణంగా ఆ కోర్సు చదివే అవకాశం లేకుండా పోవడంతో, అతని తల్లిదండ్రులు ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పరిష్కృతి కార్యక్రమానికి వెళ్లి అధికారులకు తన ఆవేదన తెలిపారు. ఆవేదన విన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సదరు విద్యార్థికి ఆర్థిక సాయం విషయమై జిల్లా విద్యాశాఖ సీఎంఓ రాజశేఖర్ కు బాధ్యతను అప్పగించారు. విద్యాశాఖ సీఎంఓ సూచన మేరకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు సదరు విద్యార్థికి ఐఐటి చదువు పూర్తయ్యేంతవరకు అయ్యే మొత్తం ఖర్చును భరిస్తామని ముందుకు వచ్చారు. దీంతో స్ఫూర్తి ఫౌండేషన్ అధికార ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ తరఫున తొలివిడతగా రూ. 50 వేల చెక్కును శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ చైర్మన్ శ్రీవ్యాల్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణకు అందిస్తున్న సహకారాన్ని, సేవలను లబ్ధి పొందిన విద్యార్థుల వివరాలను ఇతర సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వపరంగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. నిరుపేద విద్యార్థికి సకాలంలో సాయం అందేలా కృషిచేసిన విద్యాంజలి జిల్లా నోడల్ అధికారి అయిన జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి (సీఎమ్ఓ) యలగందుల రాజశేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, బైర్ల వెంకటేశ్వర్లు, శిరసాని ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

# మతం పేరుతో ఉన్మాదం

### – కాశ్మీర్లో ఉగ్రవాద ఘటనకు తీవ్రఖండన
### – మానవ హక్కుల సంక్షేమ సంఘ సమావేశం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

మతం పేరుతో మతోన్మాద ఉగ్ర మూకలు భారతీయ ఐక్యతను దెబ్బతీసే కుట్రలో భాగంగా కాశ్మీరులో మారణ హోమం సృష్టించారని మానవ హక్కుల అభయ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కూలికపోగు వెంకటేశ్వరరావు అన్నారు. మడకం ప్రసాద్ అధ్యక్షతన పెనుబల్లి మండలం వియ్యం బంజర్ గ్రామంలో మానవ హక్కుల అభయ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొలికపోగు వెంకటేశ్వరరావు అలియాస్ ప్రభుదేవా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జమ్మూ కాశ్మీరు రాష్ట్రంలోని పహల్గాంలో అమాయక ప్రజలు, పర్యాటకులను పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. భారత దేశ ఐక్యతను, కాశ్మీరు అందాలను చిదిమి వేసే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. మతం పేరుతో ఉగ్రమూకల దుశ్చర్యలకు భారతజాతి ఏకమై ఉగ్రవాదులను అంత మొందించేందుకు ప్రభుత్వాలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉగ్రవాదుల దాడిపై కాశ్మీర ప్రజలు ఐక్యంగా బహిరంగ నిరసనలు వ్యక్తం చేయడం భారత దేశ ఐక్యతకి నిదర్శనం అని అన్నారు. అమాయక పర్యాటకులను కాల్చి చంపటం ప్రపంచ మానవాళి మనుగడకే ముప్పుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో యల్. తిరపతయ్య, బంకా అశ్వీర్వాదం, ఎస్ కె యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తాపాన్ని తప్పించే తాటి ముంజలు

### –తాటి ముంజలతో కమ్మదనం, చల్లదనం
### – తాటి ముంజలతో ఆరోగ్య ప్రయోజనాలు అనేకం
### –తాటి ముంజలతో క్యాన్సర్ కి చెక్...



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వేసవికాలంలో మాత్రమే కనిపించే పండ్లలో ఒకటి తాటి ముంజలు. వేసవిలో తాటి ముంజలు తినడంతో కమ్మదనం, శరీరానికి చల్లదనం. గతంలో గ్రామాల్లో తాటి చెట్లు అధికంగా ఉండడంతో తాటి ముంజలకు కొరవ ఉండేది కాదు. గ్రామాల్లో యువకులు, పిల్లలు సరదాగా తాటి చెట్టు ఎక్కి తాటికాయలు కోసి తాటి ముంజలను తినేవారు. నేడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. తాటి చెట్లను నరికి వేయడంతో తాటి ముంజలు కొరత ఏర్పడి ప్రజలు తాటి ముంజలు డజను 80 నుంచి 100 రూపాయల వరకు కొనే పరిస్థితి ఏర్పడింది. రోడ్డు ప్రక్కన, తోపుడు బల్ల మీద కొందరు వేసవికాలంలో తాటి ముంజలు విక్రయించి ఉపాధి పొందుతున్నారు. తాటి ముంజలు తెలియని వారు తినని వారు ఉండరు అనడంలో సందేహం లేదు. వేసవికాలంలో తప్పనిసరిగా తినవలసిన పండ్లు తాటి ముంజలు. తాటి ముంజలు తినడం వల్ల వేసవికాలంలో శరీరానికి చలువ చేకూర్చి వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించి శరీరాన్ని చల్లబరుస్తుంది. తాటి ముంజలు ఆరోగ్యపరంగా అమృతంగా మన పెద్దలు చెబుతుంటారు. గోధుమ రంగు పుట్టుతో తెల్లగా జిగురు లాంటి పదార్థాన్ని కలిగి ఉండి లోపల నీరు ఉండడం వలన తాటి ముంజలను ఐస్ ఆపిల్ అని కూడా అంటుంటారు.





**తాటి ముంజలతో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నెన్నో...**

తాటి ముంజలలో ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. తక్కువ క్యాలరీలతో శరీరానికి అధిక శక్తిని అందించే గుణం కలిగి ఉంటాయి. శరీరానికి అవసరమయ్యే ఏ బి సి విటమిన్ లు, జింక్, ఫాస్ఫ్రస్, ఐరన్, క్యాల్షియం తాటి ముంజులలో అధి ,క మొత్తంలో ఉంటాయి. నీటి శాతం అధికంగా ఉండి మినరల్స్, గ్లూకోజ్ సమతుల్యం చేస్తాయి. శరీర బరువు తగ్గించడానికి దోహదపడతాయి. తాటి ముంజలలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం శరీరంలోని విష పదార్థాలను తొలగిస్తుంది. తాటి ముంజలు తినడం వలన కొన్ని రకాల ట్యూమర్స్, బెస్ట్ క్యాన్సర్లను అభివృద్ధి చేసే ఫైటో కెమికల్స్, అంథోసయనీన్ వంటి వాటిని నిర్మూలించి క్యాన్సర్ బారిన గురికాకుండా ముంజలు దోహద పడతాయాన్ని నిపుణులు సూచిస్తున్నారు.తాటి ముంజలతో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య ఉపయోగాలు ఉన్నాయని వైద్యులు సూచిస్తున్నారు. గర్భధారణ సమయంలో కొందరికి ఆహారం జీర్ణం కాకపోవడం జిర్ణ సమస్య లు తలెత్తుతాయి. తాటి ముంజలు తినడం వలన జీర్ణ ప్రక్రియ మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, ఎసిడిటీ వంటి సమస్యలను నివారిస్తుంది.వేసవికాలంలో ఎండ వేడిమికి చెమటతో అలసిపోయే శరీరానికి తాటి ముంజలు తినడంతో మానవ శరీరం ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండి వేసవి తాపాన్ని తప్పించేవి తాటి ముంజలని నిపుణులు తెలుపుతున్నారు. అనేక ఔషద గుణాలు కలిగిన తాటి ముంజలను వేసవికాలంలో ప్రతీ ఒక్కరు తప్పకుండా తినాలని వైద్యులు అంటున్నారు.

# ఇల్లందు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

**- ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ,-ఎస్పీ రోహిత్ రాజు**

**ఇల్లందు,సూర్య(మేజర్ న్యూస్)-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను తెలుసుకుని తక్షణమే విచారణ చేపట్టి న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికా రులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే వ్యక్తులను గుర్తించి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.






ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,సిఐ సత్యనారాయణ,ఎస్సై శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి దేవస్థాన ఆలయ భూములకు హద్దులు ఏర్పాటు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

మండలంలోని పాపకొల్లు గ్రామంలొ శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి దేవస్థానం అధీనంలో ఉన్న దేవుని మాన్యం భూమికి దేవాదాయ శాఖ అధికారులు శుక్రవారం హద్దులను ఏర్పాటు చేసారు. పాపకోల్లు రెవెన్యూ పరిధిలోని గుండ్ల రేవు, రాంపురం గ్రామాల సరిహద్దు సర్వే నెంబర్ 1050 లొ 4 ఎకరాలు, సర్వే నెంబర్ 1051 లొ 6.16 ఎకరాలు మొత్తం 10.16 ఎకరాల దేవుడి మాన్యం భూమికి సర్వే నిర్వహించి దేవాదాయ శాఖ అధికారులు, గ్రామస్తుల సమక్షంలో హద్దులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బెల్ సింగ్,దేవాదాయ శాఖ సర్వేయర్ అనిల్ కుమార్, జూలురుపాడు రెవెన్యూ సర్వేయర్ ప్రవీణ్, ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయ ఈఓ వెంకటరావు, జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి, కల్లూరు ఆలయ ఈవో సూర్య ప్రకాష్ రావు, నాచారం ఆలయ ఈవో శేషయ్య,



అనుపరెడ్డిపల్లి ఈవో వెంకటరమణ, ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ కోదుమూరి కోటేశ్వరరావు, టీపీసీసీ జిల్లా సోషల్ మీడియా చైర్మన్ నవీన్ రాథోడ్, ఆలయ సిబ్బంది బి సంపత్, దేవాదాయ శాఖ అధికారులు, గ్రామస్తులు, భూమి హద్దు దారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం స్పెషల్ మెజిస్ట్రేట్ ను కలిసిన కొత్తగూడెం డి ఎస్పీ

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**



కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు ను శుక్రవారం కొత్తగూడెం డిఎస్పి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్, వారి బృందము కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎం.కరుణాకర్, టి.రమేష్ కుమార్, కె.శివప్రసాద్,రాయల వెంకటేశ్వరరావు ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు రమణారెడ్డి,రవి,చంద్రశేఖర్, రమాదేవి, జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

# ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు.....

**-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మోడల్ స్కూల్ లలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాలు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఏప్రిల్ 27న నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షల కేంద్రాల సమీపంలో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్ లకు 200 మీటర్ల రేడియస్ లో సెక్షన్ 163 బి.ఎన్. ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని అన్నారు.ఏప్రిల్ 27న ఉదయం 8.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని, ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్వతంత్రం నాటినుండి పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడాలి

**-ఘనంగా మేడే వేడుకలు నిర్వహించాలి**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




స్థానిక రావి వీరవెంకయ్య భవన్లో కార్మిక సంఘాల జనరల్ బాడీ సమావేశం కోలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటి యు జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, కోలికపోగు సర్వేశ్వరావు లు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడలు కార్మికుల హక్కులను కాలరాచే విధంగా బిజెపి తీసుకు వచ్చిన రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని చేయాలని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు కార్మికులు స్వతంత్ర నాటి నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను లేబర్ కోడలు అమలు ద్వారా కేంద్ర బీజేపీ ప్రభుత్వం బలహీనపరుస్తుందని విమర్శించారు ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలను నూతనం గా తీసుకొచ్చే లేబర్ కోడలు కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తుందని అన్నారు కార్మికుల శ్రమను దోపిడీ చేసి యాజమాన్యాలకు లాభం చేకూర్చే పెట్టడం కోసం కార్మికుల చట్టాలన్నీ రద్దుచేసి పెట్టుబడిదారుల కు అనుకూలంగా చట్టాలను మార్చిందని వీటి ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో కార్మికులు 12 గంటల నుంచి 16 గంటల వరకు పనిచేయాల్సి వస్తుందని పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేయబోతున్నారని సంఘం పెట్టుకునే హక్కు లేకుండా అన్ని యాజమాన్యానికి అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారని మేడే సందర్భంగా అన్ని కార్మికుల అడ్డాల వద్ద మేడేను ఘనంగా నిర్వహించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో, రైతు సంఘాల నాయకులు రావుల రాజబాబు, గోల్డ్ స్పాట్ యూనియన్ నాయకులు హుస్సేన్, మట్టపర్తి సత్యనారాయణ, శ్రీనివాసరావు, హమాలీ నాయకులు వలి, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు పోలేటి శ్రీహరి, రాము, ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు జి రాము సత్యనారాయణ, ఓల్డ్ టాక్సీ జూనియర్ నాయకులు శ్రీనివాస్, రాంబాబు, చప్పుడి భాస్కర్, వెంకటేశ్వరావు లక్ష్మణ్,ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు

# కొమ్మినేని సత్యనారాయణ పార్థివదేహానికి నివాళులర్పించిన వెంకటరెడ్డి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**



జూలూరుపాడు గ్రామానికి చెందిన కొమ్మినేని సత్యనారాయణ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సత్యనారాయణ మరణించిన సమాచారం తెలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సొసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి వారి నివాసానికి వెళ్లి సత్యనారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు,నర్వినేని పుల్లారావు,తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, పురస్థరపు శీను తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి పథకం లబ్ధిదారులకు శుక్రవారం మండల కేంద్రమైన స్థానిక తహశీల్ కార్యాలయంలో టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు చేపడుతున్నట్లు టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, బిసి సెఎల్ మండల అధ్యక్షులు పాపారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు భద్రు నాయక్, బోనకల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనప్రియ కుమార్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ ముందు ధర్నా





## జీఎం కవిత నాయుడుకి వినతి పత్రం అందజేత

**కొత్తగూడెం సింగరేణి సూర్య,(మేజర్‌న్యూస్) -** ప్రభుత్వ రంగ సంస్థఅయిన సింగరేణి అభివృద్ధితోపాటు కార్మిక వర్గానికి సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని లక్ష్యంతో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ నుండి దశలవారి ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు ఆ యూనియన్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ పేర్కొన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి జనరల్ మేనేజర్ పర్సనల్ కవిత నాయుడు కి వినతి పత్రం అందజేశారు అనంతరం కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, పిలుపుమేరకు టిబిజికేఎస్ దశల వారి పోరాటా లు నిర్వహిస్తున్నమన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన భోగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచడం, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని, సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయుట గురించి,రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసానా వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య , తుమ్మ శ్రీనివాస్ టిబిజికేఎస్ సంయుక్త కార్యదర్శి వశికర్ల కిరణ్ యూనియన్ సెంట్రల్ కమిటీ సభ్యులు, కాగితపు విజయ్ కుమార్, బూర్గుల రవికుమార్, మాదాసు ఈశ్వర్, కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్, మహేందర్,ఫిట్ సెక్రటరీలు జివిస్ శ్రీనివాస్, పిచ్చయ్య ఆంజనేయులు,సూరజ్, సూర్యనారాయణ, రాజ్ కుమార్ ,బ్రాంచ్ సెక్రటరీలు, శివ కుమార్,వర్మ,అశోక్, తిరుపతయ్య, కోటేశ్వరరావు, అశోక్, ఉదయ భాస్కర్, శైలేష్, అమరేందర్, అనుదీప్, సూరిబాబు, జన్ని,తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్ )-** ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో 2025-26 సంవత్సరం కు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు,బాలికలకు) ,కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 26 వ తేదీ నుండి మే 20వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ నిర్వహించబడునని జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ అండ్ పిఎం నాయుడు శుక్రవారం ఒక పత్రికా ప్రకటన లో తెలిపారు. ఆసక్తి కలిగిన పిల్లలు ఈనెల 26 సాయంత్రం 4.30 గంటలకు ప్రకాశం స్టేడియం నందు ప్రారంభం అయ్యే సమ్మర్ కోచింగ్ క్యాంప్ కి హాజరు అయి తమ పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఏఐటీయుసిలో చేరిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు

## కాంట్రాక్ట్ కార్మికులకు అండగా,హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాడుతుంది




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) -** సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శుక్రవారం ఇతర యూనియన్ల నుండి ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్‌లో చేరారు.ఈ సందర్భంగా ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌వి రమణ మూర్తి, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణ ఫర్,టి నాగయ్యల సమక్షంలో కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటీయూసీ కండవాలు కప్పుకొని యూనియన్‌లో జాయిన్ అయ్యారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు అనేక సంవత్సరాలుగా పోరాటాల ద్వారా కనీస వేతనాలు,సీఎంపిఎఫ్, బ్యాంకు జీతాలు, లాభాల్లో వాటా, పెనాల్టీ విధానంలో మార్పులు తదితర హక్కులను సాధించడంలో ఏఐటియుసి ది కీలక పాత్ర అని అన్నారు.భవిష్యత్తులో వేతనాల పెంపుదల, ఉద్యోగ భద్రత, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ పోరాడుతుందని, కాంట్రాక్టు కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు. ఇతర యూనియన్‌ల నుండి ఏఐటియుసిలో చేరిన వారికి ఎల్లప్పుడూ యూనియన్ నాయకుల సహాయ సహకారాలు ఉంటాయన్నారు. యూనియన్‌లో చేరిన వారిలో ముఖ్యులు ఏ ప్రభాకర్, కిషన్, ఇంతియాజ్, నాగరాజ్,దివ్య, ప్రణయ్, సాయికిరణ్, దీపక్, శ్రావణి, ముంతాజ్ తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు హుస్సేన్, మంజు, గోవింద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఉన్న పార్కులు అభివృద్ధి చేయాలి







## ప్రీ వెడ్డింగ్ ఫోటో షూట్లకు అనుకూలంగా ఉండాలి

## జిఎంకు వినతిపత్రం అందించిన ఐఎన్‌టియుసి నేత రజాక్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో గల పార్కుల అభివృద్ధికి యాజమాన్యం కృషి చేయాలని ఐఎన్‌టియుసి ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిఎం కార్యాలయంలో జయం సాలెం రాజును కలిసి వినతిపత్రం అందించారు. రుద్రంపూర్, రామవరం, సత్తుపల్లి, జీ.కే.ఓ.సి పి, ఎకో పార్క్ ప్రగతివనం,గణేష్ చమన్ లతోపాటు నెహ్రూ బస్తి పార్క్ లలో బర్త్ డే, ప్రీ వెడ్డింగ్ ఫోటో షూట్ల కొరకు, ఉపయోగకరమైన లైటింగ్, ఫోటోషూట్ కు కావలసిన విధంగా పార్కులను రూపొందించాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గల సింగరేణి యాజమాన్యం పార్కులను అభివృద్ధి చేయడంతో పర్యాటకుల సందర్శన కూడా పెరుగుతుంది అన్నారు. దీంతో జిల్లాలోని కొత్తగూడెం, సత్తుపల్లి, ఇల్లందు, మణుగూరు ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా కొత్తగూడెం ప్రాంతంలోని పార్కులను అందంగా తీర్చిదిద్దడంవల్ల ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు.రజాక్ అందించిన వినతి పత్రానికి అయన సానుకూలంగా స్పందించి త్వరలో ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# చిన్నారికి రూ.30 వేలు ఆర్థిక సాయం అందజేసిన "టిఎన్ఆర్ ట్రస్ట్" అధినేత



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం పట్టణంలోని రామవరం ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ కళ్యాణ్ పాసి, సబియా నాజ్ ల దంపతుల నాలుగేళ్ల కుమార్తె క్రితిక ఈ ఏడాది జనవరిలో స్నానానికి తోడి ఉంచిన వేడి నీళ్ల బకెట్లో పడటంతో తీవ్ర గాయాలయ్యాయి.ఈ పాపకు చికిత్స కోసం సుమారుగా రూ.5 లక్షల ఖర్చు అయింది. పాప తండ్రి కళ్యాణ్ పాసి ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతనికి ఆర్థిక స్తోమత లేక పోవడం వలన పాపకు మెరుగైన వైద్యం అందించలేకపోతుండటంతో దాతలు సహాయం కోరారు. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ పట్టణానికి చెందిన "టిఎన్ఆర్ ట్రస్ట్" అధినేత తాండ్ర వెంకటేశ్వరరావు "టిఎన్ఆర్ ట్రస్ట్" సభ్యులు రామవరం పాప ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు కళ్యాణ్ పాసి, సబియా నాజ్ దంపతులకు రూ.30 వేలను ట్రస్ట్ సభ్యులు తాండ్ర బుచ్చిబాబు, ములకలపల్లి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు పుల్లారావు, ట్రస్టు సభ్యులు తాండ్ర నాగబాబు, మాజీ కౌన్సిలర్ తొగర రాజశేఖర్, తాండ్ర మణికంఠ, మారెడ్ల నరసింహారెడ్డి తదితరులు ఈ రోజు వారి నివాసానికి వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా టిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత తాండ్ర వెంకటేశ్వరరావు పాప త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామవరంకు చెందిన పలువురు ఆటో డ్రైవర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అహల్గమ్ జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండించిన మందలపల్లి ముస్లిం కమిటీ నాయకులు



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని అహల్గామ్ ప్రాంతంలో భారతీయులపై జరిగిన ఉగ్రవాదులు దాడిని ఖండిస్తూ మండలంలోని మందలపల్లి గ్రామ ముస్లిం సోదరులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ అధ్యక్షులు అజీమ్ మాట్లాడుతూ ఇండియన్ సిటిజెన్సీ పై ముష్కరులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండిస్తూ దాడులకు పాల్పడుతున్న ముష్కరులపై కఠినమైన చర్యలను తీసుకొని భారతదేశ హిందూ ముస్లిం సోదర భావాన్ని పటిష్ట పరచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలోనే చనిపోయిన వారి కుటుంబాలపై అల్లా దయ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమామ్ ఇనాముల్ హక్ మాజీ కోషన్స్ సభ్యులు ఎస్కే బుడే, దస్తగీర్, అమీర్ జానీ, అల్లాబకాష్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల పాలక మండలం వెంటనే నియమించాలి

## భద్రాచలం అన్నపురెడ్డిపల్లి దేవస్థానాల పాలకవర్గాన్ని ప్రకటించాలి

## శ్రావణ బోయిన నరసయ్య



**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య, (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో గూర్చి 15 నెలలు గడుస్తున్నప్పటికీ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవాలయాలకు పాలకమండలం వెంటనే ఏర్పాటు చేయాలని తొలి తెలంగాణ ఉద్యమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రావణ బోయిన నర్సయ్య డిమాండ్ చేశారు.శుక్రవారంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా గాజులరాజం బస్తి లో భక్తజన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. దేవస్థానాల ట్రస్ట్ బోర్డుల ఏర్పాటుకై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం అభినందనీయమన్నార కానీ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి150 రోజులు గడిచిందని ఇక తక్షణమే భద్రాచలం శ్రీ సీతారామచంద్రమూర్తి దేవస్థానం అలాగే అన్నపురెడ్డిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పాలక మండళ్ళుఏర్పాటు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు 1969 నుండి 2014 వరకు అలుపెరగని పోరాటం చేసి ప్రాణాలను ఎదురొడ్డి పోరాడిన ఉద్యమ కారులకు ప్రాముఖ్యతని వ్వాలన్నారు.ముఖ్యంగా భక్తిపరులను సంఘ సేవకులను నిస్వార్థపరులను ఉత్తములను సభ్యులుగా నియమించి దేవస్థానాల పవిత్రతను కాపాడాలని ఆయన కోరారు. ఉద్యమకారుల త్యాగాల వలన పార్టీల నేతలు ప్రభుత్వ పాలకులైట ఉద్యమకారులను బిచ్చగాళ్ళగా చేసిన వైఖరిని సమాజం ఎన్నడు క్షమించదన్నారు. ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేయాలని శ్రావణ్ బోయిన నరసయ్య సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో దేవులపల్లి రామ్మూర్తి, కాకెల్లి సైమన్,డి శ్రీనివాస్,ధూళిపాల మురళీధర్ రావు , ప్రసాద్ , కరుణావతి, తాటి శోభారాణి, కవిదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని తుదముట్టించాలి





**కొత్తగూడెం పౌర సమాజం ఆధ్వర్యంలో నిరసన దీక్ష**

**పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మిన్నంటిన నిరసనలు**

**మేం తలచుకుంటే పాకిస్తాన్ రూపురేఖలు కూడ మిగలవు**

**ఉగ్రవాదులకు కాంగ్రెస్ నేతల వార్నింగ్**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ లో కాశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత మత ఛాందస ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన అమాయక పర్యాటకులకు కొత్తగూడెం పౌర సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించి, పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పహిల్గమ్ ఘటనలో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన కుటుంబాలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, జెవిఎస్ చౌదరి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతూ ఈ దారుణానికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని బయటకు లాగి తగిన గుణపాఠం చెప్పాలని పహల్గాం ఉగ్రదాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్న శక్తులను విడిచిపెట్టకూడదని, ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడే వారికి త్వరలో గట్టి సమాధానమిచ్చి ఉగ్రవాదాన్ని తుదముట్టించాలన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని, భారత్ అతి పురాతన దేశమని, ఉగ్రవాదానికి భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దేశ ప్రజలు ఈ సమయంలో ఉగ్రబాధిత కుటుంబాలకు సంఘీభావంగా అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత పాషవికంగా మతం ఏంటో అడిగి మరీ భారత ప్రజలను కాల్చి చంపడం హేయమైన చర్య అని అభివర్ణించారు. ముఖ్యంగా ఉగ్రవాదులు పర్యాటకుల వస్త్రాలు విప్పి వారు ఏ మతం వారు గుర్తించి మరి వేటాడి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపుడి శేఖర్, కెకె శ్రీనివాస్, పోస్టాఫీస్ వాసు, బాల పాసి, పూనెం శ్రీనివాస్, మైనారిటీ నాయకులు గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గం ఉగ్ర దాడికి నిరసనగా కొత్తగూడెం ముస్లింల ఆధ్వర్యంలో ర్యాలీ



**కొత్తగూడెం మున్సిపాలిటీ (సూర్య మేజర్ న్యూస్ )-** ముష్కర టెర్రరిస్ట్ లు పహాల్గం పర్యాటకులను 26 మందిని కాల్చి చంపినా ఘటనకు నిరసనగా కొత్తగూడెం పట్టణ మాజీ కౌన్సిలర్ జయంతి మాసూద్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో భారీగా ముస్లింలు మహిళలు పాల్గొన్నారు.కొత్తగూడెం ఓల్డ్ డిపో నుండి బస్టాండ్ సెంటర్ వరకు కొవ్వొతులతో చనిపోయిన 26 మంది పర్యాటకులకు సానుభూతి తెలిపారు. ఉగ్రవాదం నశిచాలని నినాదలు చేసారు. ఇలాంటి అమానుషమైన ఘటనకి కారణమైన టెర్రరిస్ట్ లను క్షమించ రాధని అన్నారు.చనిపోయిన వారి కుటుంబాలకు న్యాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని నినాదాలతో ర్యాలీని బస్టాండ్ అమరవీరుల స్థూపం వరకు నిర్వహించారు.

# జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి అమానుషం : షేక్ అబ్దుల్ బాసిత్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో టూరిస్టుల పై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం దారుణం చాలా బాధాకరమైన విషయమని, ఇలాంటి దారుణానికి కులం మతం తో ఎలాంటి సంబంధం లేదని, ఇలాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి జమాతే ఇస్లామి హింద్ రామవరం,రుద్రంపూర్ శాఖ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు.చుంచు పల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ లోని మస్జిద్ ఎ ఖుబా లో శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖురాన్‌లో అల్లాహ్ ఒక మనిషి ప్రాణాన్ని తీయడం యావత్ మానవాళి ప్రాణం తీసినట్లు అని, ఒక మనిషి ప్రాణం కాపాడితే యావత్ మానవాళి ప్రాణం కాపాడినట్లు అని హితబోధ చేశాడు. హింస ద్వారా పేరు ధర్మాన్ని అణుచడం అత్యంత హేయమైన చర్య అని కూడా దైవం సెలవిచ్చాడు."తన చేతల ద్వారా, చూపుల ద్వారా ఆలోచన ద్వారా ఎవరికైనా నష్టం కష్టం కలిగిస్తే మీరు విశ్వాసులే కాదు "ద్వేషించే వారిని ప్రేమించమని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు.మంచి చెడు ఒకటి కాదు చెడును అతి శ్రేష్టమైన మంచి ద్వారా తొలగించు, నీ ప్రాణ శత్రువు సైతం నీ ప్రాణ స్నేహితులు అయిపోవడం మీరు గమనిస్తారు అని ఖురాన్ బోధిస్తుంది.అమాయకులను చంపమని ఇస్లాం ఏనాడూ ప్రోత్సాహించదని అన్నారు.ప్రతి మతం మంచిని మానవత్వాన్ని చాటి చెప్పుతుంది.ముక్కు పచ్చలారని నీవు వధువుతో పాటు అమాయకులైన వారిని పొట్టన పెట్టుకున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మేరుగైన వైద్యం అందించాలి.స్వార్థ రాజకీయాలకు స్వస్తి పలికి కులమతాల మధ్య శాంతి సామరస్యం కోసం, కృషి చేయాలని ఉగ్రవాదానికి మతానికి ఎలాంటి సంబంధం ఉండదు. ఇలాంటి సంఘటనలను మానవతా వాదులందరు ఖండించాలి. అని కోరారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్, షబ్బీర్, రజాక్, సోను బాయ్, అజ్జర్, రఫీ, ఆలం, షమీం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము





**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో శుక్రవారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారీ ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

### నేడు ఆలయంలో "రుద్రహెూమం"

"మాసశివరాత్రి" సందర్భంగా శనివారం "రుద్రహెూమం" ఉదయం 9.00గం॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం? వరకు, స్వామివారి కళ్యాణం ఆలయ ఆవరణలో గల యాగశాలలో అత్యంత వైభవంగా, శాస్త్రోక్తముగా నిర్వహించబడును. కలియుగములో మానవులకు సంప్రాప్తించే కష్ట, నష్టముల నుండి విముక్తి కలిగించే మహిమాన్వితమైన హెూమం రుద్రహెూమమని పురాణాల ణాల ద్వారా ద్వారా తెలుస్తున్నది. తెలుస్తున్నది. ఈ రుద్రహెరీమములో ములో పాల్గొన్న వారికి రుద్రుడు (శివుడు) కష్టములు, దారిద్ర్యము, ఋణబాధలు, ఇతర ఇబ్బందుల నుండి విముక్తులను చేసి ఆయురారోగ్య, అష్టఐశ్వర్యాలను కలుగచేయును. ఈ రుద్రహెూమంలో పాల్గొను భక్తులు ముందుగా గానీ, అదే రోజు గానీ రూ. 1,516/- లను కట్టి గోత్రనామములు నమోదు చేసుకొని హెూమంలో పాల్గొనగలరు. పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదము అందచేయబడును. ప్రత్యేక్షంగా పాల్గొనలేని భక్తుల పేర సంకల్పం చేసి హెూమము నిర్వహించబడును. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించగలరు.

### నేడు ఆలయంలో "శనిత్రయోదశి సందర్భంగా శనిశ్వరునికి తైలాభిషేకం"

"శనిత్రయోదశి" సందర్భంగా శనివారం శనిశ్వరుడిని తైలాభిషేకం ఉదయం 9.00గం॥ల నుండి నిర్వహించబడును. జన్మ నక్షత్ర, నామ దోషములు ఉన్నవారు శనిశ్వరునికి తైలాభిషేకం చేయడం ద్వారా దోషములు తొలగిపోయి ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను కలుగచేయును. కావున భక్తులు ఈ పూజలో పాల్గొనగలరు

# పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలి

### టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఉద్యమ తరగతులు పాల్వంచలోని పెద్దమ్మ గుడి దగ్గర గల శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ ఉద్యమ తరగతులలో ముఖ్య వక్తగా టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి ముఖ్య ఉపన్యాసకులుగా పాల్గొని వివిధ మండలాల నుంచి హాజరైన టీఎస్‌యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్లు, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, టీఎస్‌యుటిఎఫ్ సభ్యులు, ముఖ్య కార్యకర్తలుగా పాల్గొన్న వారి ఉద్దేశించి మాట్లాడారు. శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్‌గా జిల్లా అధ్యక్షులు మురళీమోహన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చావా రవి ఉపాధ్యాయ ఉద్యమం సాధించిన విజయాలు అనే అంశంపై మాట్లాడి ఉపాధ్యాయ ఉద్యమం స్వాతంత్ర పూర్వం నుండి నేటి వరకు జరిగిన ఉపాధ్యాయ ఉద్యమ తీరు తెన్నులను వివరించారు. ప్రస్తుత విద్యా విధానంలో గల అనే విషయాలను గురించి వివరిస్తూ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడానికి ఉపాధ్యాయులు గ్రామస్తుల సహకారంతో కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ బడిలో గల సౌకర్యాలను అందరికి అర్థం అయ్యే రీతిలో తెలుపాలని, ప్రభుత్వం కూడా కొత్త పాఠశాల ల జోలికి వెళ్లకుండా ఉన్న పాఠశాలను బాగు చేయాలని కోరారు. తరగతి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా ప్రస్తుత పాఠశాలలను తీర్చిదిద్దాలని దానికి అనుగుణమైన సంస్కరణలు తీసుకురావాలని కోరారు. ఉపాధ్యాయులను బోధనేతర పనులకు దూరం చేయాలన్నారు. విద్య అందరికీ అందే విధంగా నూతన విద్యా విధానంలో తగిన మార్పులు చేయాలని కోరారు. ప్రస్తుత పాఠశాల దానికి అనుగుణంగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ శిక్షణ తరగతులలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వి వరలక్ష్మి ఎం రాజయ్య కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి హాథిరామ్, బి .రాంబాబు, ఎస్ కే యాకూబ్ పాషా, ఆర్ రమేష్ కుమార్, కే గంగాధర్, ఆర్ ప్రసాద్, డి దాసు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కృష్ణ బి కిషోర్ సింగ్, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా నాయకులు ఎ .పద్మలత, బి ప్రకాష్ రావు, గోపి వరప్రసాద్ , రాందాస్, సురేష్, లక్ష్మ, బాలకృష్ణ, సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

**-ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి రాజేశ్వరి**
**-భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**
**-నేలకొండపల్లి మండలం తిరుమలాపురం తండా గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన నోడల్ అధికారిణి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):/నేలకొండపల్లి, ఏప్రిల్ -24**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. గురువారం నేలకొండపల్లి మండలం తిరుమలాపురం తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సును నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిసుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం





లోగా దరఖాస్తులని నోడల్ అధికారిణి అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక అయిన నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సులో భాగంగా అధికా రులు కొంగర, అమ్మగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుమలాపురం తాండ గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 31, కొంగర గ్రామంలో 23, అమ్మగూడెం గ్రామ రెవెన్యూ సదస్సులో 68 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటే శ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఆర్ఐలు రవి, మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మమతా వైద్య,దంత, నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

మమత ఎడ్యుకేషనల్ సొసైటీ, ఖమ్మం వారి నిర్వహణలో నున్న మమత వైద్య కళాశాల, మమత దంత వైద్య కళాశాల మరియు మమత నర్సింగ్ కాలేజీల సంయుక్త గ్రాడ్యుయేషన్ డే ను నేడు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కాళోజి నారాయణరావు యూని వర్సిటీ అఫ్ హెల్త్ సైన్సెస్ (కాళోజి నారాయణరావు వైద్య విశ్వవిద్యా లయం) వైస్ ఛాన్సలర్ డా. పి.వి. నందకుమార్ రెడ్డి విశిష్ట అతిథిగా పువ్వాడ అజయ్ కుమార్, చైర్మన్, మమత విద్యా సంస్థలు రాష్ట్ర రోడ్ రవాణా శాఖ మాజీ మంత్రి పాల్గొననున్నారు. ఈ వేడుకలో 360 మంది వైద్య విద్యార్థులు, 190 మంది దంత వైద్య విద్యార్థులు, 100 మంది నర్సింగ్ విద్యార్థులు దాదాపు 2000 మంది విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొంటారు. ఈ కార్యక్రమములో పువ్వాడ నాగేశ్వరరావు , మమత విద్యా సంస్థలు స్ఫూర్తి ప్రదాత, పువ్వాడ జయశ్రీ, సెక్రటరీ, మమత విద్యా సంస్థలు, డాక్టర్ పువ్వాడ నయన్ రాజ్, డైరెక్టర్ మమత విద్యా సం స్థలు, డాక్టర్ పువ్వాడ నరేన్, డైరెక్టర్, మమత విద్యా సంస్థలు, డాక్టర్ బి. అనూరాధ, ప్రిన్సిపాల్, మమత వైద్య కళాశాల, డాక్టర్ జి. వెంకటేశ్వర రావు ప్రిన్సిపాల్, మమత దంత వైద్య కళాశాల, డాక్టర్ కృష్ణవైష్ణవి, ప్రిన్సిపాల్, మమత నర్సింగ్ కళాశాల అన్ని శాఖలకు చెందిన విభాగాధిపతులు, సంబంధిత కళాశాలల అధ్యాపకులు పాల్గొంటారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్ద తండాలో జై బాపు.... జై భీమ్... జై సంవిధన్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**


ఖమ్మం రూరల్ మండలంలో జై బాపు... జై భీమ్... జై సంవిధన్ కార్యక్రమం ఈ నెల 26వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండాలో జరగనుంది. కావున ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంబూరు దయాకర్ రెడ్డిమంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్.

# బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతం చేయాలి

## - మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, తాత మధుసూదన్ రావు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :**

బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని మంగలితండా, ఈశ్వరమాదారం, రాజుపేటబజార్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన పార్టీ జెండా గద్దెలను ఎమ్మెల్సీ తాతామధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో నిర్వహించబడుతున్న పార్టీ 25వసంతాల వేడుక బహిరంగ సభను ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే సభకు గ్రామాలనుంచి భారీ ఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు. భారీ జన సమీకరణ జరిగేలా గ్రామ అధ్యక్షులు బాధ్యత తీసుకుని జనాన్ని తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వేముల వీరయ్య కార్యదర్శులు, ఆసిఫ్ పాషా, ఇంటూరు శేఖర్, మళ్లీడి వెంకన్న,




మాజీ సర్పంచి తేజ వత్ రాములు ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, గుగులోతు రామారావు,భూక్య లక్ష్మణ్ నాయక్, కోలిశెట్టి శ్రీనివాస్, రామకోటి, ముఖ్యనాయకులు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.:**

భూసార పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి వాణి అన్నారు. శుక్రవారం గైగొల్లపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ, డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భూసార ఆవస్యకతను గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏవో మాట్లాడుతూ రైతులంతా తమ భూముల పోషకవిలువలు తెలుసుకోవాలంటే భూసార పరీక్షలతోనే సాధ్యమన్నారు. భూసార పరీక్షల అనంతరం భూమిలో ఏమిలోపం ఉందో ఆ మిశ్రమాన్ని అందించాలని కోరారు. ప్రతి రెండు, మూడు సంవత్సరాలకొకసారి భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. భూసార పరీక్షలు చేసిన తరువాత ఏ ఎరువులు ఎంత మోతాదులో వాడాలో తెలుస్తుందని తెలిపారు. భూసార పరీక్షల ఫలితాన్ని 15నిమిషాలలో విశ్లేషణ పత్రాన్ని రైతులకు అందిస్తామని తెలిపారు. అనంతరం డిజిటల్ గ్రీన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యశోద మాట్లాడుతూ భూసార పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం




ప్రోగ్రామ్ మేనేజర్ జ్యోతి మాట్లాడుతూ రైతులు డిజిటల్ యాప్ ద్వారా తమ సమస్యలకు సమాధానాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సాయిరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో తుంబూరు దయాకర్ రెడ్డి, మేకల మల్లి బాబు యాదవ్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామంలో యాదవులంతా భైరవనిపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో రాజకీయాలు వర్గాల కతీతంగా నూతనంగా గంగమ్మ తల్లి గుడిని ఏర్పాటు చేసుకుని శుక్రవారం నాడు గంగమ్మ తల్లి,పోతురాజు విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా జరిగింది. . వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు ఖమ్మం క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా అఖిలభారత యాదవ్ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు యాదవ్ లు పాల్గొన్నారు. గ్రామంలోని యాదవులు ఘన స్వాగతం పలికి గంగమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పంటలు పుష్కలంగా పండాలని, సమృద్ధిగా వానలు కురవాలని, ప్రజలందరికీ అవసరమైనప్పటికీ అనాదిగా కురుమ యాదవులు మాత్రమే గంగమ్మ తల్లికి, పోతురాజుకు బోనాలతో మొక్కులు తీర్చుకొని సేవిస్తుంటారని, ప్రతి గ్రామంలో ఈ సాంప్రదాయం కలిగి ఉండటం చాలా గర్వకారణం అని పేర్కొన్నారు. వనభోజనాల సాంప్రదాయం కూడా శ్రీకృష్ణ పరమాత్మ కాలము నుండి కొనసాగటం చాలా గొప్ప సాంప్రదాయమని తెలిపారు. భైరవునిపల్లి గ్రామంలో ఇంటిలోనుండి బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా గుడి వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించారు. గ్రామం అంతా పండుగ వాతావరణం తో జాతరను తలపించింది . విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి ప్రతిష్ట చేయడం జరిగింది. పూజారులు జొన్నభట్ల ప్రసాద్ శాస్త్రి నాగయ్య శాస్త్రి ఆధ్వర్యంలో యంత్ర స్థాపన, కళ్యాణం, విగ్రహ ప్రతిష్ట,





దృష్టి కుంభం, పూర్ణాహుతి, మహదాశీర్వచనం కార్యక్రమాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన శ్రీనివాస్, మల్లె బోయిన ఉపేందర్, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, కనక బండి కనకరాజు బుర్ర వెంకన్న, బాలిన చిన్న నారాయణ కనక బండి రమేష్, నూక చిన్న నాగయ్య బొల్లం సత్యనారాయణ, కనక బండి సత్యనారాయణ నూక సీతారాములు, కవిత, బొల్లం రామారావు నూక వెంకటేశ్వరరావు,బుర్రనాగభూషణం, బాలిన కోటయ్య శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య కొర్లకుంట నాగేశ్వరరావు, గోళ్ళ శ్రీనివాసరావు మరికంటి రమేష్ గ్రామస్తులు యాదవ బంధువులు మిత్రులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లను కలిసిన లింగాల రవికుమార్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఈనెల 29న ఉదయం 10 గంటలకు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ముగింపు ఉత్సవాలకు హాజరుకావాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ మరియు పోలీస్ కమిషనర్ సునీల్ లను బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ కలసి ఆహ్వానించారు గత 25 ఏళ్లుగా బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం ప్రజా చైతన్యం కోసం నిరంతరం కృషి చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలు విగ్రహావిష్కరణలు అంబేద్కర్ ప్రజా చైతన్య బాట ప్రజాచైతన్య సదస్సులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు సెమినార్లు ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు రక్తదాన శిబిరాలు చలివేంద్రాలు అన్నదాన కార్యక్రమాలు ప్రభుత్వ ఆసుపత్రిలలో పండ్లు పంపిణీ విద్యార్థులకు నగదు బహుమతులు వృద్ధులకు బాలలకు వస్త్రాల పంపిణీ కరోనాలో నిత్యవసర వస్తువులు పంపిణీ లాంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని రవికుమార్ తెలియజేశారు

# యశోద హాస్పిటల్‌లో అరుదైన వైద్య చికిత్స

**- విలేకరుల సమావేశంలో డాక్టర్ బాల సుబ్రహ్మణ్యం, డాక్టర్ విశ్వేశ్వర రావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




యశోద హాస్పిటల్ సోమాజిగూడ లో అరుదైన వ్యాధికి చికిత్స అందించినట్లు యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ డాక్టర్ విశ్వేశ్వరరావు బాల సుబ్రహ్మణ్యం ట ఎండీ , డిఎన్ బి , డిఎం పల్మోనాలజీ – గోల్డ్ మెడల్ , ఫెలోషిప్ ఇన్ స్లీప్ మెడిసిన్ గోల్డ్ మెడలిస్ట్ , ఫెలోషిప్ ఇన్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ మలేషియా ఊ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలు నుండి సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో సీనియర్ కన్సలెంట్ పరివాలిస్ట్ గా ఉన్నారని ఖమ్మం నుండి మూడు నెలల క్రితం వెంకట రాములు అనే పేషంట్ కడుపులో బాగా రక్తం వచ్చి సీరియస్ కండిషన్ లో రావడం జరిగిందని వెంటనే ప్రోపోస్కోప్ టెస్టింగ్ చేసామని ఇది చాలా అడ్వాన్స్ వ్యాలీబుల్ అని ఈ ప్రోపోస్కోప్ టెస్టింగ్ కడుపులో ఎక్కువగా ఎక్కడ నుండి రక్తం వస్తుందో ఆ స్పాట్ ని ఐడెంటి చేస్తుందనీ అలా గుర్తించడం వల్ల రక్తం ఎక్కువ రాకుండా కంట్రోల్ చేయవచ్చు అని అన్నారు.ఇది చాలా అడ్వాన్స్ అని కంట్రోల్ చేసిన తర్వాతకి రక్త పరీక్షలు చెయ్యగా ఆటో యూమీ నుండి రక్తం వచ్చిందని తెలిసింది . కోటిలో ఒకరికి అలా వస్తదని అన్నారు . దీనిని శరీరం ఐడెంటి చేయలేదు. చాలామంది దగ్గు వచ్చినప్పుడు నోట్లో నుండి రక్తం వస్తే అది క్యాన్సర్ , లంగ్స్ ప్రాబ్లం , టీబి అని అనుకుంటారు కానీ ఇది అలాంటిది కాదు అని అన్నారు.సహజంగా మెజార్టీ పేషంట్ ఆక్షన్ శాతం తగ్గి మెంటిలేటర్ పై ఉంటాడని ప్రజెంట్ మా దగ్గరకు వచ్చిన పేషెంటు కు రక్తం రావడం తగ్గిందని కండిషన్ బాగానే ఉందని అబ్జర్వేషన్ లో ఉంచామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ కార్పొరేట్ రిలేషన్షిప్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీధర్ రావు , మేనేజ్మెంట్ బాలకృష్ణ పాల్గొన్నారు .

# 16 డివిజన్ లో జై బాపు! జై భీమ్! జై సంవిధాన్!

**-కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ,-డివిజన్ ప్రజల నుంచి విశేష స్పందన**

**-హాజరైన పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ, మేయర్, డిప్యూటీ మేయర్**









**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు! జై భీమ్! జై సంవిధాన్! కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం ఖమ్మం నగరం 16 డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్యక్రమ వన్ టౌన్ ఇంచార్జ్ ఖాదర్ బాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం నేడు విపత్కర పరిస్తితులు ఎదుర్కొంటుంది. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవలసిన ఆవశ్యకత మనందరి బాధ్యతగా భావించాలన్నారు. బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై ఈడీ కేసులను ప్రయోగిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో 15 నెల లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా నేతలు డివిజన్ ప్రజలకు వివరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హయాంలోనే దంసలాపురం, కొత్తూరు కాలనీ, సీతారాంపురం అభివృద్ధి జరిగిందన్నారు. అనేక మంది పేదలకు ఇళ్ల పట్టాలతో పాటు ఇల్లు నిర్మించారని తెలిపారు. వరదల సమయంలోను ముంపు బాధితులను ఆదుకున్నారని తెలిపారు. మున్నేరు ముంపు గురి కాకుండా రిటైనింగ్ వాల్ నిర్మించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, ప్రతి ఇంటికి 200 యూనిట్లు లోపు కరెంటు, రూ 500 గ్యాస్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు, లేనివారికి స్థలంతో పాటు ఇల్లు, ఉపాధి అవకాశాల కోసం రాజీవ్ యువ శక్తి ద్వారా సబ్సిడీ రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్పొరేటర్ మేడారం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించడం పై వక్తలుఅభినందించారు. ఈ కార్యక్రమంలోడివిజన్ అధ్యక్షుడు సత్యాల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకుడు మధిర బ్రహ్మా రెడ్డి, నాయకులు బొమ్మిశెట్టి రమేష్, అమల ప్రకాష్, నర్రా శీను, రాజ వర్ధన్, నర్సిరెడ్డి, ఎల్ హనుమంతరావు, జి వెంకటేశ్వర్లు, కే నరసింహారావు, శీను తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన .....

## - వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

### -వైరా మండల కేంద్రంలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం వైరా మండల కేంద్రంలోని కామిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం- 2025 పై అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఆర్డీఓ నరసింహా రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. ˇతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. ఆర్డీఓ జి. నరసింహా రావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత



గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూ ముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్ప నిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ త యారు చేయాల్సి ఉంటుందన్నారు. భూ ముల విస్తీర్ణం మార్పులు, చేర్పులకు అవ కాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. పెండ ింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల తహసీల్దార్ కే.వి. శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ సరస్వతి, వ్యవసాయ శాఖ అధికారిణి కరుణ శ్రీ, మునిసిపల్ కమీషనర్ వేణు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం.....

## - వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

### -ఏన్కూరు మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తయారు చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం ఏన్కూరు మండల కేంద్రంలోని కమ్మ వారి కళ్యాణ మండపంలో నిర్వహించిన భూ భారతి భూమి హక్కుల చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు కట్టబెట్టింది అని, వాటిని భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని, విఆర్ఓ వ్యవస్థ, అనుభవదారు కాలం మళ్ళీ వస్తుందని, భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు పరిగణలోకి తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. రైతాంగ భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని, హక్కుల రికార్డుల వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చుని, అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్ళవచ్చుని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ ఏ.డి. కరుణ శ్రీ, ప్యాక్స్ చైర్మన్ శెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, ఏన్కూరు మండల తహసీల్దార్ సి. హెచ్. శేషగిరి రావు, ఎంపీడీఓ రమేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహా రావు, ఎంపీఓ జీవీఎస్. నారాయణ, పంచాయతీ సెక్రటరీలు, ఏ.ఈ.ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీలో ఫాలక్ నాజ్‌కు డాక్టరేట్ ప్రధానం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

హైదరాబాద్ చైతన్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ ఫార్మసీ విభాగం పరిశోధకురాలు ఫాలక్ నాజ్ డాక్టరేట్ సాధించారు. ఈ మేరకు శుక్రవారం సీడీసీ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.వి. పురుషోత్తం రెడ్డి, సాత్వికరెడ్డి, వైస్ చాన్స్ లర్ జి.దామోదర్, డీన్ అఫ్ ఫార్మసీ శంకరయ్య, డీన్ అఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ టీ. క్రిస్టోఫర్, పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్ లు ఫాలక్ నాజ్ కు డాక్టరేట్ ప్రకటించారు. ఫార్మకాలజీ' అనే అంశంపై సీడీసీ కళాశాల ఫార్మసీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ పర్యవేక్షణలో ఫాలక్ నాజ్ సమర్పించిన పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టరేట్ సాధించిన ఫాలక్ నాజ్ ప్రస్తుతం ఖమ్మంలోని బ్రౌన్స్ ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఫాలక్ నాజ్ భర్త అస్లాం ఖాన్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు, అత్తమామలు వహీద్ ఖాన్, జీబత్ పర్వీన్, తల్లిదండ్రులు నిఖాత్ సుల్తానా, వరంగల్ క్రిస్టియన్ కాలనీలోని యూనిక్ హైస్కూల్ డైరెక్టర్ మీర్జా సమీ ఉల్లా బేగ్, అన్న మీర్జా ఉమేర్ ఉల్లా బేగ్, మరిది అసిఫ్ ఖాన్ , పిల్లలు మహిర ఖాన్ మొయినుద్దీన్ ఫాలక్ నాజ్ ను అభినందించారు.

# తరుగు పేరుతో నిలువ దోపిడీ..

## - బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

పాలేరు నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మిల్లర్లు రక రకాలుగా కొర్రీలు పెడుతూ, ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకవస్తే, మిల్లర్లు అధికారులతో కుమ్మక్కై క్వింటాకు ఐదు నుండి ఏడు కేజీల తరుగు తీస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన పలు అంశాలు ప్రస్తావించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోలు లో మిల్లర్ల పెత్తనం చెలాయిస్తూ రైతులను నూకల పేరుతో ఇష్టం వచ్చినట్టు తరుగు తీస్తూ ఉండటంతో



రైతుల కంట్లో కన్నీరు చూడవలసి వస్తుందని విచారం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే ట్రక్కు షీట్ అందచేయవలసి ఉన్నప్పటికీ, అధికారులు దీనికి విరుద్ధంగా మిల్లర్లు చేతిలో పెడుతున్నారని తెలిపారు. దీనినే అదునుగా భావించిన మిల్లర్లు నిలువు దోపిడి చేయటంతో రైతుల పాలిట శాపంగా మారుతోందని దుయ్యబట్టారు. కాటాలు పూర్తి కాగానే ట్రక్కు షీట్ ఒక్క రైతుకు ఇవ్వడం లేదు. హమాలీ ఖర్చు కూడా రైతుల నుంచి వసూలు చేస్తూ, వాటిని రైతుల ఖాతాలో జమ చేయకుండా మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటి అయినా జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.